సంత్ శ్రీ ఆశారామ్‌జీ ఆశ్రమం ద్వారా ప్రచురించబడుతున్న

# ఋషి ప్రసాద్

Rishi Prasad

Price : ₹ 7 Language : Telugu
Publication Date : 1st June 2022
Year : 17 Issue : 06
(Continuing Issue : 354)
Number of Pages : 36
(Including Cover Pages)

## గురుపూర్ణిమ ప్రత్యేక సంచిక

గురుపూర్ణిమ : జులై 13



శ్రీకృష్ణ భగవానుడు గురుపూర్ణిమ పండుగను జరుపుకుంటాడు, తన గురువు వద్దకు వెళతాడు.



దేవతలు తమ గురువైన బృహస్పతికి పూజ చేస్తారు.



దానవులు కూడా తమ గురువైన శుక్రాచార్యునికి పూజ చేస్తారు.



తమ సద్గురువులైన భగవత్పాదులు సాయీ శ్రీ లీలాషాజీ మహారాజ్‌గారి పట్ల అహోభావాన్ని వ్యక్తపరుస్తూ పూజ్య బాపూజీగారు

దసరా పండుగ క్షత్రియుల కొరకు, దీపావళి వైశ్యుల కొరకు, శ్రావణీ పౌర్ణమి బ్రాహ్మణుల కొరకు, శివరాత్రి శివభక్తుల కొరకు, జన్మాష్టమి కృష్ణభక్తుల కొరకు ప్రత్యేకం అయితే గురు పౌర్ణమి యొక్క పర్వం మాత్రం మానవమాత్రుల కొరకు, దేవతలు మరియు దానవమాత్రుల కొరకు ప్రత్యేకం. సకల ధర్మాలు, జాతులు, పంథ్‌లు, సాంప్రదాయాల కొరకు గురు పౌర్ణమి పర్వం అభ్యున్నతికై సందేశాన్నిస్తుంది. - పూజ్య బాపూజీ

ఎలా జరిగింది ఋషి ప్రసాద్ యొక్క ఆరంభం ? 13




రావి-చెట్టుకు మహత్త్వ ఎందుకు ? 22



గిర్ ఆవుల స్వర్ణక్షార-యుక్తమైన చికిత్సా-శుద్ధ దేశవాళి నెయ్యి 29



# సాధనలో శీఘ్ర సాఫల్యం కొరకు 12 నియమాలు

(గురుపౌర్ణమి మహాపర్వం సందర్భంగా ప్రత్యేక కానుక) - పూజ్య బాపూజీ

బ్రహ్మవేత్త సద్గురువు ద్వారా ఇవ్వబడిన మంత్రం ఇష్టమంత్రం, సర్వోన్నతమైన మంత్రం అలాంటి దృఢమైన విశ్వాసాన్ని కలిగి ఉండాలి ఇక అది 'ఢ్రేం-ఢ్రేం' మంత్రం కావచ్చు గాక. ఒక గురువు శిష్యునికి ధనప్రాప్తి కొరకు మంత్రాన్ని ఇచ్చారు : "వెళ్ళు నాయనా ! వెళ్ళి 'ఢ్రేం-ఢ్రేం-ఢ్రేం...' జపం చెయ్యి." అతడు 'ఢ్రేం-ఢ్రేం'ను గురుమంత్రంగా భావించి నిమగ్నమయ్యాడు జపంలో అతడికి దానితో ధనప్రాప్తి యొక్క కోరిక నెరవేరింది.




**మంత్రమూలం గురోర్వాక్యమ్ ।** విన్నాము 'రామ్-రామ్' అయితే ఇప్పుడు అది గురుమంత్రమై లభించడంతో మాట పూర్తయి పోయింది... కబీర్‌జీ నిమగ్న మయ్యాడు, సిద్ధపురుషుడ య్యాడు. తర్కవితర్కాల ద్వారా భగవంతుడిని, సద్గురువును లేదా గురుమంత్రాన్ని తెలుసుకోవడం జరగదు. గురుమంత్రాన్ని, గురు-తత్త్వాన్ని తెలుసుకోవాలంటే భక్తి, శ్రద్ధ, తత్పరత మరియు సాతత్యం కావాలి. కాబట్టి మంత్రదీక్షితులైన సాధకులు ఈ 12 మాటలను సరిగ్గా అర్థం చేసుకోవాలి.

**ఓ సాధకులారా ! మీ బుద్ధిని ఆకాశం వలె విశాలంగా, మీ చిత్తాన్ని సముద్రం వలె గంభీరంగా మరియు మీ నిశ్చయాన్ని హిమాలయాల వలె పటిష్టంగా చేసుకోండి, ఇక చూడండి, సిద్ధిర్భవతి కర్మజా...** కర్మను ఆచరించడం వల్ల మీకు సిద్ధి ప్రాప్తిస్తుంది అలాగే అష్టసిద్ధులు-నవనిధులు కాదు, ఆత్మసిద్ధి ప్రాప్తిస్తుంది ! అష్టసిద్ధులు-నవనిధులు మాయకు చెందినవి, కాలగమనంలో క్షీణించి పోతాయి అయితే ఆత్మసిద్ధిని మహాప్రళయం కూడా తాకలేదు, 33 కోట్ల మంది దేవతలు నీకు వ్యతిరేకంగా నిలబడినా కూడా నీ ఆత్మసిద్ధి, ఆత్మజ్ఞానాన్ని లాక్కోలేరు. ఒకవేళ ఆత్మసిద్ధి పొందాలనే కోరిక ఖచ్చితంగా ఉంటే నువ్వు నీ జీవితంలో ఈ 12 మాటలను తప్పక పాటిస్తావు :

**(1) గురుమంత్రం, ఇష్టమంత్రాన్ని రహస్యంగా ఉంచండి** అలాగే మాలను గౌరవించండి. మాలను ఎక్కడంటే అక్కడ పెట్టి మరచిపోకండి. ఏ మాలతో జపం చేస్తారో దానిని సాధారణమైనదిగా భావించకండి. ఎప్పుడైనా దురదృష్టంకొద్దీ మాల తెగిపోతే అలాగే పూసలు తగ్గిపోతే క్రొత్తమాలలోని పూసలను జపం చేసుకునే మాలలో కలిపి జోడించండి. ఏ మాలపైన నువ్వు గురు మంత్రాన్ని జపించావో దాని ప్రతి ఒక్క పూస ఇష్టమైనది, దాని కణం-కణం మంత్రం యొక్క ప్రభావంతో పవిత్రమైనది, పావనమైనది.

**(2) నిశ్చిత సమయం మరియు నిశ్చిత ప్రదేశంలో భజన-ధ్యానం మరియు నియమం చెయ్యండి.** నిశ్చిత సమయంలో కూర్చోవడం వల్ల ఆ సమయంలో మీ మనస్సు దానంతట అది ధ్యానం, జపంవైపు వెళుతుంది అలాగే నిశ్చిత ప్రదేశంలో చేసినట్లయితే ఆ ప్రదేశంలో కూర్చోవడంతోనే దానంతట అది జపం కొనసాగుతుంది. ప్రయాణంలో ఉండడం వల్ల నిశ్చితమైన ప్రదేశం లభించనట్లయితే అక్కడ యథోచితంగా ఏది లభించినా ఆ ప్రదేశంలో మీ నియమాన్ని చేసుకోండి అయితే ఇంట్లో మాత్రం ఎలాంటి ప్రదేశాన్ని ఏర్పాటు చేసుకోవాలంటే అక్కడ ధ్యానం-జపం మాత్రమే జరుగుతూ ఉండాలి, ప్రాపంచిక కర్మలు అక్కడ జరగకూడదు.

హిమాలయాలలో ఏ గుహలలోకి వెళతారు ? పుణ్య క్షేత్రాలలో ఈనాడు ఎలాంటి ఎలాంటి వారు దొరబడ్డారో కదా ! నేను ఎన్నో అనుభవాలు చవి చూశాను. ఇప్పుడు మీరు మీ ఇంట్లోనే పుణ్యక్షేత్రాన్ని ఏర్పాటు చేసుకోండి. అలాగే సద్గురువు ఎక్కడ ఉంటే అక్కడి భూమి మహాపుణ్య క్షేత్రం. నాకైతే నైనిటాల్ లోని అడవి మహాపుణ్యక్షేత్రం. భగవంతుని భక్తి, భగవంతుని చింతన, స్మరణ, భగవత్-జనులైన మహాపురుషుల సాన్నిధ్యంలో లేదా మహాపురుషుల భూమిపైన కూర్చోవడం, వారి సత్సంగాన్ని వినడం అనేది నిజమైన సంపాదన. →





# గురు-శిష్యుల సంబంధం ప్రేమకు సర్వోన్నతమైన రూపం !

పరమహంస యోగానందజీ తన సద్గురు దేవులైన శ్రీ యుక్తేశ్వర గిరిజీతో గల మధుర సంబంధం యొక్క వర్ణనను తన జీవితానికి చెందిన కొన్ని జ్ఞాపకాల ద్వారా చేసుకుంటూ ఇలా చెబుతారు :



నా గురుదేవులతో గల నా సంబంధం ఏదైతే ఉందో దాని కంటే మించి వేరొక సంబంధాన్ని నేను ఈ లోకంలో ఊహించను కూడా ఊహించలేను. గురుశిష్యుల సంబంధం ప్రేమకు సర్వోన్నతమైన రూపం. ఒకసారి 'నేను హిమాలయాలలో చక్కగా భగవత్ ప్రాప్తి కొరకు సాధన చెయ్యగలను' అని ఆలోచించి గురువు ఆశ్రమాన్ని విడిచి పెట్టేశాను. అది నా పొరపాటు. తరువాత త్వరగానే ఈ విషయం నాకు తెలిసి వచ్చింది. ఇంత జరిగిన తరువాత కూడా మళ్ళీ నేను ఆశ్రమానికి తిరిగి వచ్చినప్పుడు గురుదేవులు నేను వెళ్ళలేద-

(దయచేసి పేజీని తిప్పండి)

→ సంవత్సరాల తరబడి ఇక్కడి ఆశ్రమాలలో (సంత్ శ్రీ ఆశారామ్‌జీ ఆశ్రమాలలో) భజన, ధ్యానం నడుస్తూ ఉంది. ఎంతటి అశాంతి వ్యక్తి అయినా సరే ఇక్కడి ఆశ్రమ వాతావరణంలోకి వచ్చినట్లయితే అతడి చిత్తంలో ఇక్కడి ఆధ్యాత్మిక ఆభా యొక్క ధ్యానయోగం యొక్క, భక్తియోగం యొక్క ఎంతోకొంత సాత్త్వికత అనుభూతిలోకి వస్తుంది. కాబట్టి ఆశ్రమం యొక్క పవిత్ర భూమిపైన ధ్యానం, జపం యొక్క లాభాన్ని తప్పక పొందుతూ ఉండాలి.

(3) విద్యుత్ ప్రసరణకాని స్వచ్ఛమైన ఆసనం ఉండాలి. భజన-ధ్యానం చేస్తున్నట్లయితే ఒక రకమైన సాత్త్విక ఊర్జా లేదా విద్యుత్ శరీరంలో ఉత్పన్నమౌతుంది, అది శరీరాన్ని ఆరోగ్యంగా మరియు మనస్సును ప్రసన్నంగా ఉంచడంలో సహాయపడుతుంది. అర్థింగ్ లభించడం వల్ల ఆ విద్యుత్ నశించిపోతుంది కాబట్టి దాని రక్షణ కొరకు గొంగడి వంటి విద్యుత్ ప్రసరణ కాని ఆసనం ఉండాలి.

(4) సులభంగా కూర్చోదగినటువంటి చక్కని ఆసనం (బాసికపట్టు) ఉండాలి. కూర్చోవడంలో లేదా మాలను జపించడంలో అలాంటి ఇలాంటి ఒత్తిడి ఉండరాదు, సహజంగా కూర్చోగలగాలి. అలాగే కూర్చున్నప్పుడు వెన్నెముక నిటారుగా ఉండాలి. వంగి కూర్చున్నట్లయితే ఊర్జా యొక్క ప్రవాహం మరియు ప్రభావం ఊర్ధ్వగామి కావడంలో ఆటంకం ఏర్పడుతుంది, మనస్సు పరుగులు తీస్తుంది, సోమరితనం వచ్చేస్తుంది, నిద్ర వస్తుంది లేదా లేచి పరుగులు పెట్టాలనే ఆలోచన కలుగుతుంది కాబట్టి తిన్నగా కూర్చోండి. వాస్తవానికి అన్నివేళలా వెన్నెముకను నిటారుగా ఉంచి కూర్చోవాలి.

**(5) ఉత్తరం లేదా తూర్పువైపుకు ముఖాన్ని ఉంచి భజన, ధ్యానం, నియమం చెయ్యాలి.** దీనితో సాత్త్వికత పెరుగుతుంది. అయితే ఈ మాట సత్సంగ సమయం లేదా గురువు ఎదుట లేదా వ్యాసపీఠం ఎదుట కూర్చున్నప్పుడు పాటించాల్సిన పనిలేదు. గురువు ఒకవేళ దక్షిణంవైపు కూర్చుంటే మీ ముఖం అటువైపే ఉండాలి, అక్కడ సంశయం ఉండరాదు. అక్కడ గురు-తత్త్వం యొక్క తన రీతి నడుస్తుంది.

**(6) భగవంతుడిని ప్రార్థించండి.** ఏ ఏ సమస్యలు-ఇబ్బందులు ఉన్నాయో వాటిని తొలగించుకోవడానికి బలం మరియు జ్ఞాన ప్రాప్తికై ప్రార్థన చెయ్యండి అలాగే ఎవరిని ప్రార్థిస్తారో వారిని దాని విషయంలో సర్వోన్నతంగా భావించండి. ఒక ప్రతిమ ఎదుట సర్వోన్నతమైన భావంతో ప్రార్థన చేయగా రుబ్బురాయిలో నుండి భగవంతుడు ప్రత్యక్షం కాగలిగినప్పుడు జీవించి ఉన్న సద్గురువు లేదా వారి శ్రీచిత్రం సమక్షంలో సర్వోన్నతమైన భావంతో ప్రార్థన చేసిన మీదట వారి హృదయంలో నుండి భగవత్ కృప ఎందుకు వర్షించదు ! మనకు సహాయం లభించకుండా ఎలా ఉండగలదు ! (సశేషం) ❐

స్నేట్లుగా నా పట్ల వ్యవహరించారు. వారు ఎంతో సహజ భావంతో మాట్లాడుతూ ఉండేవారు... నన్ను చివాట్లు పెట్టడానికి బదులు వారు శాంత భావంతో అన్నారు : "నేడు తినడానికి మన వద్ద ఏముందో ? పద చూద్దాం."

నేను అన్నాను : "గురుదేవా ! ఆశ్రమాన్ని విడిచి పెట్టి వెళ్ళిన కారణంగా నాపైన కోపం లేదా ?"

"ఎందుకు కోపగించుకుంటాను ? నేను ఎన్నడూ ఎవరిపైనా ఎలాంటి ఆశను కలిగి ఉండను కాబట్టి ఎవరి పని కూడా నా కోరికకు విరుద్ధంగా ఉండనే ఉండజాలదు. నేను నా స్వార్థం కొరకు నిన్ను ఎన్నడూ ఉపయోగించుకోను, నీ నిజమైన సుఖంలోనే నాకు ఆనందం ఉంటుంది."

వారు ఇలా అనడంతో నేను వారి చరణాలలో పడిపోయాను, నా నోటి నుండి ఈ మాటలు వెలువడ్డాయి : "మొదటిసారి నా పట్ల నిజమైన ప్రేమను చూపించేవారు నాకు లభించారు !"

ఒకవేళ నేను నా తండ్రిగారి వ్యాపారాన్ని చూసుకుంటూ ఉంటే అలాగే ఈ విధంగా మధ్యలోనే పారిపోతే తండ్రి నాపై కోపగించుకునేవారు. నాకు పెద్ద జీతం గల మంచి ఉద్యోగం వచ్చింది కానీ నేను దానిని తిరస్కరించడంతో 7 రోజుల దాకా వారు నాతో మాట్లాడలేదు. వారు నాకు అత్యంత నిష్కపటమైన పితృప్రేమను ఇచ్చారు అయితే ఆ ప్రేమ గుడ్డిది. ధనం నాకు సుఖాన్ని ఇస్తుందని వారి ఆలోచన. ధనం నా సుఖంలో మంట పెడుతుంది. నేను రాంచీలో విద్యాలయాన్ని నెలకొల్పినప్పుడు తండ్రిగారు మెత్తబడ్డారు, తరువాత అన్నారు : "నువ్వు ఆ ఉద్యోగాన్ని స్వీకరించనందుకు నాకు సంతోషంగా ఉంది." మరి నా గురుదేవుల మనో వృత్తిని చూడండి. నేను భగవంతుని అన్వేషణలో వారి ఆశ్రమాన్ని విడిచిపెట్టి వెళ్ళిపోయాను అయితే దానితో వారికి నా పట్ల గల ప్రేమలో ఎలాంటి తేడా రాలేదు. వారు నన్ను ఏమీ అనలేదు మరి ఇతర సందర్భాలలో నేను ఏదైనా పొరపాటు చేస్తే ఖచ్చితంగా చివాట్లు పెట్టేవారు. వారు అనేవారు : "ఒకవేళ నా ప్రేమ రాజీపడడానికి సిద్ధపడితే అది ప్రేమే కాదు. నీ ప్రతిక్రియ యొక్క భయంతో నాకు నీ పట్ల నా వ్యవహారంలో ఏదైనా మార్పు తీసుకురావలసి వస్తే నీ పట్ల నా భావనను నిజమైన ప్రేమగా చెప్పుకోలేము. నాలో నీతో స్పష్టంగా మాట్లాడే సామర్థ్యం ఉండాలి. నువ్వు ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు వెళ్ళవచ్చు అయితే ఇక్కడ నా వద్ద ఉన్నంత దాకా నీ మేలు కొరకు, నువ్వు ఎప్పుడు పొరపాటు చేసినా నీ దృష్టికి ఈ విషయాన్ని తప్పకుండా తీసుకువస్తాను."

నేను ఎన్నడూ కల్పన కూడా చెయ్యలేదు ఎవరికైనా నా పట్ల ఇంతటి అభిరుచి ఉంటుందని. వారు నా కోసమే నా పట్ల ప్రేమను చూపేవారు. వారు నా సంపూర్ణత్వాన్ని కోరుకునేవారు. వారు నన్ను సర్వోన్నతమైన సుఖంలో చూడాలనుకునే వారు. వారి సంతోషం దీనిలో ఉండేది. నేను భగవంతుడిని పొందాలని వారు కోరుకునేవారు.

గురుశిష్యుల మధ్య ఈ విధమైన ప్రేమ చిగురించినప్పుడు శిష్యునిలో గురువు పట్ల అతి తెలివిని ప్రదర్శించాలనే కోరికే కలగదు, గురువులో శిష్యునిపై ఏ రకమైన అధికారం లేదా నియంత్రణను చెయ్యాలనే కోరిక కలగదు. వారి సంబంధం కేవలం జ్ఞానం, వివేకంపైన ఆధారపడి ఉంటుంది. ఇలాంటి ప్రేమ మరొకటి ఉండదు. అలాగే ఈ ప్రేమను నేను నా గురువు నుండి రుచి చూశాను. □


## 'ఋషి ప్రసాద్' సభ్యత్వం కోసం

'ఋషి ప్రసాద్' మాస పత్రిక అనే 'సత్సంగ గంగ' లక్షలాది, కోట్లాది హృదయాలను పవిత్రం చేసి జీవితాన్ని సార్థకం చేస్తూ ఉంది. విభిన్న పండుగలు, ఉత్సవాలు వంటి శుభ సందర్భాలలో మీ ప్రియ మిత్రులకు, స్వజనులకు, సాధకులకు ఈ పత్రికను చేర్చి పుణ్యాన్ని అర్జించండి.

2 సం॥ల చందా : ₹ 140,
5 సం॥ల చందా : ₹ 340, జీవిత చందా : ₹ 750

ఎం.ఓ. పంపాల్సిన చిరునామా : 'ఋషి ప్రసాద్ సేవా కేంద్రం' 3-6-240, హిమాయత్ నగర్, హైదరాబాద్-29, ఫోన్ : 9030602680, 9391233462

**Download : rishiprasad app(or)**
**Visit : rishiprasad.org**

సంత్ శ్రీ ఆశారామ్‌జీ ఆశ్రమం మరియు సేవా కేంద్రాలు : సంత్ శ్రీ ఆశారామ్‌జీ ఆశ్రమం, RGI ఎయిర్‌పోర్ట్ చెక్‌పోస్ట్ దగ్గర, గొల్లపల్లి రోడ్, శంషాబాద్, హైదరాబాద్ - 501218,
ఫోన్ : 7093004116, 7674989363
సత్సాహిత్య సేవా కేంద్రం : మెక్ డొనాల్డ్స్ ఎదురుగా, హిమాయత్ నగర్, 3-6-240, హైదరాబాద్-29,
ఫోన్ : 9030226680






# ఆధ్యాత్మిక ప్రగతికి ఇది కాకుండా వేరొక ఉపాయం లేదు

- స్వామి శివానంద



ఆధ్యాత్మిక మార్గం కఠినమైనది అలాగే అడ్డదిడ్డంగా ఉంటుంది. ఇది అంధకారంతో కప్పబడి ఉంటుంది. ఎవరైతే ఈ మార్గంలో నడిచి ఉన్నారో అలాంటి గురువు యొక్క ఆవశ్యకత ఉంటుంది. వారు మార్గాన్ని చూపి సాధకుని ఇబ్బందులను తొలగిస్తారు. పరంపరతో సద్గురువు ద్వారా శిష్యునికి ఆత్మజ్ఞానం ఇవ్వడం జరుగుతుంది. గహినీనాథ్‌జీ నివృత్తి నాథ్‌జీకి బ్రహ్మ విద్యను ఉపదేశించారు. నివృత్తి నాథ్‌జీ జ్ఞాన్‌దేవ్‌జీకి ఈ జ్ఞానాన్ని ఇవ్వడం జరిగింది. గౌడపాదజీ గోవిందపాదజీకి కైవల్య రహస్యం యొక్క జ్ఞానాన్ని ఇచ్చారు. గోవింద పాదజీ ఆద్య శంకరాచార్యుల వారికి శిక్షణనిచ్చారు, ఆద్య శంకరాచార్యజీ సురేశ్వరాచార్యునికి శిక్షణ నిచ్చారు. (సంత్ దాదూ దయాళ్‌జీ యొక్క పరంపరలో సంత్ నిశ్చలదాస్‌జీ వచ్చారు అలాగే దీనిలో తరువాత స్వామీ కేశవానందజీ వచ్చారు, వీరు భగవత్పాదులు సాయీ శ్రీ లీలాషాజీ మహారాజ్‌పైన కృపను వర్షించారు. సాయీ లీలాషాజీ మహారాజ్ పూజ్య సంత్ శ్రీ ఆశారామ్ బాపూ గారికి తమ కృపా అమృతంతో తృప్తులను గావించి తమ స్వరూపంలో మేల్కొల్పారు. - సంకలనకర్త)




ఆధ్యాత్మిక మార్గం సర్వథా భిన్నమైన మార్గం. ఇది పట్టభద్రులు కావడానికి వ్రాసేటటువంటి పరీక్ష కాదు. ప్రతి ఒక్క అడుగులో సద్గురువు యొక్క తోడ్పాటు అవసరమౌతుంది. నేటి నవ యువక సాధకులు అహంకారాన్ని కలిగి ఉంటారు. వారు గురువు యొక్క ఆజ్ఞలను పాటించడం గురించి చింతించరు. వారు ఆరంభం నుండే స్వతంత్రులుగా ఉండాలని కోరుకుంటారు. వారు సద్గురువును ఎన్నుకోవడంలో 'నేతి-నేతి' సిద్ధాంతం అలాగే 'పారిపోవడం-త్యాగం-లక్షణం'* అనేవాటిని ప్రయోగిస్తారు అలాగే అంటారు : గురుర్నైవ శిష్యః చిదానందరూపః శివోఽహం శివోఽహమ్ ॥ వారు తురీయ అవస్థలో ఉన్నామని అనుకుంటారు కానీ వారికి ఆధ్యాత్మం మరియు సత్ యొక్క సరిగమల జ్ఞానం కూడా ఉండదు. ఇష్టారీతిని స్వతంత్రమని భావిస్తారు. ఇది ఒక గంభీరమైన, చింతించవలసిన పొరపాటు. ఈ కారణం చేతనే వారు ఉన్నతిని సాధించలేక పోతారు. వారు సాధనకు చెందిన ప్రభావాన్ని అలాగే భగవంతుని ఉనికిలో విశ్వాసాన్ని కోల్పోయి ఉంటారు. వారు కాశ్మీరు నుండి గంగోత్రి మరియు గంగోత్రి నుండి రామేశ్వరం దాకా ఉద్దేశ్య రహితంగా తిరుగుతూ ఉంటారు అలాగే మార్గంలో పంచదశి, విచార సాగర్ మరియు గీతలోని ఉదాహరణలను చూపి ఏదో వాగుతూ ఉంటారు. వారు జీవన్ముక్తులయ్యామని చూపించుకుంటారు.

ఎవరైతే సద్గురువు చూపిన మార్గంలో చిరకాలం దాకా ఉంటారో అలాగే వారి ఉపదేశాలను తర్కించకుండా పాటిస్తారో, వారు ఆధ్యాత్మ పథంలో నిస్సందేహంగా ఉన్నతిని సాధిస్తారు. ఆధ్యాత్మిక ప్రగతికి ఇది కాకుండా వేరొక ఉపాయం లేదు.

* ఆ లక్షణం దేనిలో పదం లేదా వాక్యానికి చెందిన కొంత భాగం యొక్క అర్థాన్ని స్వీకరించి కొంత భాగం యొక్క అర్థాన్ని త్యజించడం జరుగుతుందో అది.

ఎవరైతే గురువు యొక్క మాటను గౌరవిస్తారో, ఎవరికైతే గురువు వచనాల పట్ల శ్రద్ధ మరియు వాటిని అనుసరించి నడవడంలో తత్పరత ఉంటుందో, అతడు గౌరవనీయుడిగా మారిపోతాడు. - పూజ్య బాపూజీ

# భవరోగం నుండి ముక్తికై యుక్తిని ఇస్తారు సద్గురువు

శాస్త్ర ప్రసాదం

మాతా పార్వతీదేవి శివుడిని అడిగింది : "శ్రీరాముడు భగవంతుడు, అవతార పురుషుడు అయినట్లయితే ప్రజలందరూ అతడిని భగవంతునిగా రూపంలో ఎందుకు చూడలేకపోతున్నారు ?"

శివుడు అంటాడు : "పార్వతీ !

**ముకుర్ మలిన్ అరు నయన్ విహీనా ।**
**రామ్ రూప్ దేఖహిం కిమి దీనా ॥**

ఎవరి హృదయం అనే దర్పణం మురికిగా ఉందో అలాగే ఎవరైతే నేత్రహీనులో పాపం వారు శ్రీరామచంద్రుని రూపాన్ని ఎలా చూడగలరు !"

(శ్రీరామచరిత. బా.కా.: 114.2)

వ్యక్తి వద్ద దర్పణమైతే ఉంది కానీ అది స్వచ్ఛంగా కాకుండా మలినంగా ఉండడంతో వ్యక్తి అలాంటి దర్పణంలో తన ఆకృతిని ఎలా చూసుకోగలడు ! అలాగే మలిన అంత:కరణం గల వ్యక్తి భగవంతుడిని మరియు భగవత్ స్వరూపులైన మహాపురుషులను భగవంతుని రూపంలో చూడలేడు ఇక లాభం పొందడం నుండి వంచితులై దురదృష్టవంతుడిగానే ఉండిపోతాడు.

## మన రోగాలకు వైద్యుడు

వాస్తవానికి మన మనస్సే దర్పణం. దానిని స్వచ్ఛంగా చేసుకునే ఉపాయాన్ని చెబుతూ సంత్ తులసీదాస్‌జీ శ్రీరామచరిత మానస్ యొక్క అయోధ్య కాండలో అంటాడు :

**శ్రీగురు చరన్ సరోజ్ రజ్ నిజ మను ముకురు సుధారి ।**

గురుదేవుల చరణాల ధూళి (వారి సత్సంగం, సేవ మరియు ఆత్మానుభవం) ద్వారా మనస్సు అనే దర్పణాన్ని శుభ్రం చేసుకోవచ్చు. గురుదేవులు చెప్పిన ఉపాయంతో మనస్సును ఆరోగ్యవంతం చేసుకోవచ్చు.

ఉత్తర కాండంలో మనస్సు యొక్క రోగాలు (కామం, క్రోధం, లోభం, మోహం మొ॥) మరియు వాటి మందుల గురించి విస్తృతమైన వర్ణన ఉంది. కాకభుశుండుడు గరుడుడితో అంటాడు :

**"నేమ ధర్మ ఆచార్ తప్ గ్యాన్ జగ్య జప్ దాన్ ।**
**భేషజ పుని కోటిన్హ నహిం రోగ్ జాహిం హరిజాన్ ॥**

'నియమం, ధర్మం, ఆచారం (ఉత్తమ ఆచరణ), తపస్సు, జ్ఞానం, యజ్ఞం, జపం, దానం అలాగే ఇంకా ఎన్నో కోట్లాది ఔషధాలు ఉన్నాయి అయితే ఓ గరుడుడా ! వాటితో ఈ రోగాలు నశించవు.'

(శ్రీ రామచరిత. ఉ.కాం. : 121)

వాస్తవానికి మందులు ఎన్నో ఉన్నాయి కానీ రోగాలు తొలగిపోవు. మంచి కార్యాల కారణంగా ప్రాణుల రోగాల అణచబడ్డాయి అందుచేతనే ప్రత్యక్షంగా కనిపించడం లేదు కానీ అవి తప్పకుండా ఉన్నాయి."

గరుడుడు అడిగాడు : "మనం మనస్సు యొక్క ఈ రోగాలను నశింపజేయాలనుకుంటే అలాగే ఆరోగ్యంగా ఉండాలనుకుంటే ఉపాయం ఏమిటి ?"

కాకభుశుండుడు అంటాడు : "నువ్వు వైద్యుని వద్దకు వెళ్ళు !"

వాస్తవానికి లోకంలో ఎవరైనా వ్యక్తి మీ-మా దోషాలను వర్ణించినట్లయితే దీని వెనుక హీనంగా చూపాలనే, విరుద్ధమైన ఉద్దేశ్యం ఉంటుంది. అప్పుడు సహజంగానే మనకు చెడుగా అనిపిస్తుంది. అయితే మనం డాక్టరు లేదా వైద్యుని వద్దకు వెళితే అతడు 'నువ్వు పథ్యాన్ని పాటించవు లేదా నువ్వు ఫలానా పొరపాటు చేస్తున్నావు దాని కారణంగా రోగం ఏర్పడింది' అని అన్నప్పుడు మనం చెడుగా భావించం. అదే విధంగా అహంకారంలో, మమకారంలో చిక్కుకుని జనన మరణాలనే రోగాలను ఇచ్చే మనో రోగాల నుండి ముక్తిని పొందడానికై సద్గురువు అనే వైద్యుని వద్దకు వెళ్ళాల్సి ఉంటుంది : **సద్‌గుర్ బైద్...** సద్గురువే వైద్యులు.

దీని అభిప్రాయమేమిటంటే **మనం బ్రహ్మవేత్త సద్గురువు వద్దకు వెళ్ళినట్లయితే ముందు ఇలా భావించుకుని వెళ్ళాలి అదేమిటంటే మనస్సు**





**రోగంతో ఉంది అలాగే దానిని ఆరోగ్యపరచడానికే మనం సద్గురువు అనే వైద్యుని వద్దకు వెళుతూ ఉన్నాము.**

## రావణునికి లాభం ఎందుకు కలగలేదు ?

ఏ వ్యక్తి తనను రోగిగా భావించడో, ఎవరి రోగం ఎంతగానో పెరిగిపోయిందో అనగా ఎవరైతే స్వయంగా తనకు రోగం కలిగిందనే నిష్కర్షకు రావడంలో సమర్థుడు కాలేడో అలాంటి వ్యక్తికి సద్గురువు అవసరమని అనిపించనే అనిపించదు, ఫలితంగా అతడు తన దోషాల నివారణ కొరకు సద్గురువు వద్దకు వెళ్ళడు. అలాంటివారిని ప్రకృతియే కర్మల బంధనాలలో బంధించి బలవంతంగా చికిత్స చేస్తుంది ఎందుకంటే అలాంటి వ్యక్తి సద్గురువు వద్దకు వెళ్ళినా కూడా రావణుని వలె అతడికి ఎలాంటి లాభం కలగనే కలగదు. రావణుని స్థితి అలాంటిదే. ఉదాహరణకు ఎవరైనా వ్యక్తి విశ్వప్రసిద్ధుడైన డాక్టర్ని పిలిచి 'మా వద్ద ప్రపంచప్రఖ్యాత డాక్టరు వస్తాడు' అని గర్విస్తాడు. దీని వల్ల అతడికి గర్వానికి చెందిన అనుభూతి కలగవచ్చు కానీ ఒకవేళ అతడి మందు యొక్క సేవనను మరియు అతడి ద్వారా చెప్పబడిన పథ్యాన్ని అతడు పాటించకపోతే అతడికి ఎలాంటి లాభమూ కలగదు. రావణుని సమస్య అదే.

మనం బ్రహ్మవేత్త సద్గురువు వద్దకు వెళ్ళినట్లయితే ముందు ఇలా భావించుకుని వెళ్ళాలి అదేమిటంటే మనస్సు రోగంతో ఉంది అలాగే దానిని ఆరోగ్యపరచడానికే మనం సద్గురువు అనే వైద్యుని వద్దకు వెళుతూ ఉన్నాము.

రావణుడు శివుడిని గురువుగా స్వీకరించినది దోషాల నివారణ కొరకు కాదు, కేవలం ప్రతిష్ఠ కొరకు 'జీవితంలో ఎవరైనా గురువు ఉండడం అవసరం' అని.

## సద్గురువు అనే వైద్యునిపైన పూర్తి విశ్వాసం ఉండాలి

ఎంతోమంది ప్రశ్నిస్తూ ఉంటారు 'జీవితంలో సద్గురువు ఉండడం అవసరమా కాదా ?' అంటే జవాబు ఏమిటంటే ఒకవేళ మన మనస్సు రోగిగా ఉన్నప్పుడు, దానిలో దోషాలు ఉన్నప్పుడు ఎలాగైతే వైద్యుని అవసరముంటుందో అలాగే సద్గురువు అవసరం కూడా ఉంటుంది. దేనినైతే మనం డాక్టరు నుండి కోరుకుంటామో దానినే మనం సద్గురువు నుండి ఆశించాలి 'వారు మా లోపాలను నశింపజెయ్యాలి, జనన మరణాలు అనే రోగం నుండి మాకు ముక్తిని కలిగించాలి.' అయితే దానితోపాటు **సద్‌గుర్ బైద్ బచన్ బిస్వాసా** - సద్గురువు ఏది చెప్పినా వారి మాటలపైన మనకు పూర్తి విశ్వాసం ఉండాలి 'నా సద్గురువు ఏది చెప్పినా అది నా మేలుకొరకే అలాగే పూర్తిగా నిజం చెబుతున్నారు.'

## మందుతోపాటు పథ్యం కూడా అవసరం

సద్గురువు 'ఈ మంత్రాన్ని తీసుకో, ఈ మాలను తీసుకో' అని అంటే మందునే ఇచ్చారని భావించాలి. కొందరితో 'నువ్వు జపం చెయ్యి' అని అంటారు. మరికొందరితో 'నువ్వు ధ్యానం చెయ్యి' అంటారు. సద్గురువు శిష్యులకు వేరు వేరు సాధనలను చెబుతారు. అయితే మనం ఒక ప్రక్క సద్గురువు చెప్పిన సాధన అనే మందును సేవిస్తూ మరొకప్రక్క ఇష్టారీతి అనే కుపథ్యాన్ని కూడా సేవిస్తూ ఉన్నట్లయితే ఒకవేళ మందు యొక్క లాభం కలిగినా కూడా స్వల్పంగానే కలుగుతుంది, కారణం మందు పరిమాణం కొద్దిగా అలాగే కుపథ్యం యొక్క పరిమాణం అధికంగా ఉండడమే. అందుచేతనే కాకభుశుండుడు గరుడుడితో మొదట మందు గురించి చెప్పకుండా పథ్యం గురించి వినుఅంటాడు :

**సద్‌గుర్ బైద్ బచన్ బిస్వాసా ।**
**సంజమ్ యహ్ న బిషయ్ కై ఆసా ॥**

'సద్గురువు అనే వైద్యుని వచనాలలో విశ్వాసం ఉండాలి. విషయ వికారాల పట్ల ఆశ ఉండరాదు, ఈ సంయమనం (పథ్యం) ఉండాలి.'

(శ్రీరామచరిత. ఉ.కాం. : 121.3)

(వచ్చే సంచికలో మీరు సద్గురువు అనే వైద్యుని యొక్క మందు ఏమిటి, దేనితో తీసుకోవాలి మరియు పథ్యం ఏమిటి అలాగే మందు తిని ఆరోగ్యవంతుడయ్యే వ్యక్తి యొక్క లక్షణాలు ఏమిటి ? అనేవాటి గురించి చదువుతారు.) ❐

# అంతర్యామిలోకి వచ్చే అభ్యాసాన్ని చేసుకోవడానికి ఉత్తమ కాలం : చతుర్మాసం

**(చతుర్మాసం : జులై 10 నుండి నవంబరు 4)** – పూజ్య బాపూజీ

దేవశయని ఏకాదశి నుండి దేవఉఠీ ఏకాదశి వరకు గల ఈ చతుర్మాసం ఆధ్యాత్మిక ఖజానాను నింపుకోవడానికి గల కాలం. వర్షకాలపు రోజులలో ఆకలి ఉండదు అందుకే ఉపవాసం లేదా ఒక పూట భోజనం చెయ్యాలి. జీవనీశక్తి భోజనాన్ని అరిగించడంలో ఎక్కువ ఖర్చుకాకపోవడం వల్ల అది మిగులుతుంది. ఈ రోజులలో వాతావరణం ఆహ్లాదకరంగా, చక్కగా ఉంటుంది. వసుంధర ఆకుపచ్చని చీరను కట్టుకుని తన పూర్తి యౌవన దశలో ఉంటుంది. అంటే వసుంధరా దేవి మాధుర్యం, చల్లని గాలులు, చిరుజల్లులు, మేఘాల ఉరుకులు, మెరుపులు... ఈ ప్రాకృతిక సౌందర్యంలో మనోవృత్తి ఊర్ధ్వగామి అవుతుంది. శ్రావణ మాసంలో అనుష్ఠానం మొదలైన వాటిని చెయ్యడానికి ఋషులు విధిని తెలిపారు. అంటే ఈ రోజులలో మీరు మీ నిష్ఠతో ఉండాలి. రెండు లేదా నాలుగు వారాలు – అలాంటి ఏదైనా నియమంతో ఇంద్రియాల ఆలనా–పాలనలో పడకుండా, మీ జీవితాన్ని సాదా–సీదాగా ఉంచుతూ ఔషధం వలె ఆహార–వ్యవహారాలు చేస్తూ మీ సుఖస్వరూపమైన అంతర్యామి ఆత్మ–పరమాత్మలోకి వచ్చేటందుకు అభ్యాసం చెయ్యండి.

**జ్ఞానం వినడం వల్ల మోక్షం కలగదు, జ్ఞానాన్ని విన్న తరువాత దానిలో స్థితి కలగడం వల్ల ముక్తి అనుభవమౌతుంది. జ్ఞానాన్ని వినడం వల్ల ఎంతో లాభం అయితే విన్న జ్ఞానాన్ని జీర్ణించుకోవ దానికి సమయాన్ని కేటాయించకపోతే పరమ పద ప్రాప్తికి కలగాల్సిన లాభం నుండి వంచితులౌతారు.**

నర్మదానది, ఏదైనా చెరువు ఒడ్డున, కొండపైన, ఏదైనా ఆశ్రమంలో లేదా పవిత్ర ప్రాంతంలో, వేదాంతానికి చెందిన సంస్కారాలకు పోషణ లభించే ప్రదేశంలో కొంత సమయం అభ్యాసం చెయ్యండి అంతేగానీ లభించినది కూడా వెళ్ళిపోయే వాతావరణంలో కాదు. వేదాంత నిష్ఠను చెల్లాచెదురు చేసే వాతావరణం ఎంతో లభించింది, అజ్ఞానులైతే ఎంతో మంది నిండి ఉంటారు. మీ అద్వైత సిద్ధాంతంలో స్థితిని పొందడానికి, పరమాత్మ తత్త్వాన్ని పొందడానికి పోషకంగా ఉన్న వాతావరణాన్ని ఆశ్రయించి మీరు కొన్ని రోజులు అక్కడ ఉండండి. ఆ రోజులలో మొబైల్, వార్తాపత్రికలు, రేడియో, టీ.వీ., మొ॥ వాటికి తిలోదకాలలివ్వండి ఎందుకంటే జన్మించేది, వెళ్ళిపోయేది ఒంటరిగానే, అలాగే రాత్రిపూట నిద్రలోనూ ఒంటరిగానే ఉంటారు. నిద్రలో ఒంటరిగా ఉండడంతో శారీరక అలసట నశిస్తుంది, అప్పుడప్పుడు ధ్యానం–సాధన–భజనలో ఒంటరిగా కూర్చుంటే జనన–మరణాల అలసట నశించడం మొదలౌతుంది.

ఎలాంటి అవకాశాన్ని చూసుకోవాలంటే పరిచయస్తులు, బంధువుల ఝంఝూటం, ప్రాపంచికత్వం ఉండకూడదు, సత్సంగం లభిస్తూ ఉండాలి. మన కంటే సాధన–భజనలో ఉన్నతులైన వారి తోడు లభించాలి, సాధన–భజనలో సజాతీయ ప్రభావం గలవారు లేదా ఎవరైనా బ్రహ్మవేత్త సాన్నిధ్యం లభిస్తే ఇక చెప్పేదేముంటుంది ! అప్పుడు సాధన–భజన చెయ్యాల్సి ఉండదు, దానంతట అది జరుగుతుంది.

శాస్త్రాలలో వస్తుంది, మనం వేదాంత–జ్ఞానాన్ని శ్రవణం చేసిన దానికంటే 10 రెట్లు అధికంగా మననం చెయ్యాలి అలాగే దాని కంటే 10 రెట్లు అనగా శ్రవణం కంటే 100 రెట్లు అధికంగా నిదిధ్యాసనం చెయ్యాలి. అయితే వక్త కుశలుడై, సంత్ పరమాత్మ–అనుభవ సంపన్నుడై, అతడికి తన స్వరూపంలో నిష్ఠ ఉంటే అలాగే వేదాల రహస్యం కూడా తెలిసి ఉంటే, శ్రోత్రియ, బ్రహ్మనిష్ఠ, కృపాళు ఆచార్యుడై ఉంటే ఆ మహాపురుషుని సాన్నిధ్యంలో ఒకవేళ వేదాంత–అమృతాన్ని వినడానికి లభించినట్లయితే శ్రవణంతోపాటు కొంత మననం మరియు నిదిధ్యాసనం కూడా కలగడం మొదలౌతుంది. మననం చేసుకున్న దానికి ఫలితం ఏమిటి ? ఏమిటంటే ఆత్మ పట్ల, మన స్వరూపం పట్ల ఏ సంశయమైతే ఉందో అది కొంత దానంతట అది నివృత్తి అవుతూ ఉంటుంది. నిదిధ్యాసనం కలిగిన దానికి ఫలితం ఏమిటి ? ఏమిటంటే ఆనందం వస్తుంది.

అంటే సాధన–భజన కొరకు అమృతతుల్యమైన ఈ కాలం యొక్క లాభాన్ని పొందండి అలాగే మానవ జీవితం యొక్క సర్వోత్తమ లాభమైన పరమాత్మప్రాప్తి పథంలో శీఘ్రంగా ముందుకు వెళ్ళండి. ❒





# సంవత్సరమంతటి లెక్కలను చూసుకుని ముందుకు వెళ్ళడానికి సంకల్పించుకునే రోజు

– పూజ్య బాపూజీ

గురుపౌర్ణమి అనేది మానవ జీవితానికి చక్కని ఏర్పాటు చేసేటటువంటి, లఘువును ఉన్నతంగా మార్చేటటువంటి పౌర్ణమి. లఘు వస్తువుల పట్ల ఆసక్తి, ప్రీతి జీవుడిని తుచ్ఛంగా మార్చేస్తుంది అలాగే పరమాత్మ పట్ల ప్రీతి, జ్ఞానం జీవుడిని గొప్పవాడిగా మార్చేస్తుంది. 'గురువు' అనగా పెద్ద. శ్రుతి, యుక్తి, అనుభూతితో జీవితానికి చెందిన గొప్పలో గొప్ప రహస్యాలను, గొప్పలో గొప్ప వసులను, గొప్పలో గొప్ప సౌకర్యాల గురించి ఎవరైతే వివరిస్తారో వారిని 'గురువు' అనడం జరుగుతుంది. ఒకవేళ మానవ జీవితంలో నుండి ఈ గురుపౌర్ణమి వెళ్ళిపోయినట్లయితే మానవ జీవితం రెక్కల పురుగులు, ఈగలు మరియు దోమల కంటే కూడా అధికంగా పతనమైపోతుంది.

## గురుపౌర్ణమి, వ్యాస పౌర్ణమి జులై 13

గురుపౌర్ణమి యొక్క పావన పర్వం నిమిత్తంగా మనం ఈ పావన ప్రార్థన, పావన జిజ్ఞాస, ఇచ్ఛను చేద్దాం 'మాకు ఈ లోకం కలగా అనిపించే రోజులు ఎప్పుడు వస్తాయి ? సుఖం యొక్క సమయంలో హృదయంలో హర్షం కలగకుండా, దు:ఖం యొక్క సమయంలో శోకం కలగకుండా, సుఖ దు:ఖాలకు మనం సాక్షిగా మారే రోజులు ఎప్పుడు వస్తాయి ? బ్రహ్మజ్ఞాని మహాపురుషుల యొక్క అనుభవం మా అనుభవంగా మారే రోజులు ఎప్పుడు వస్తాయి ?'...

### శుభ సంకల్పం చేసుకునేందుకు శుభ అవకాశం

గురుపౌర్ణమి రోజు హర్షశోకాలు, విషాదానికి అతీతంగా నిర్భయ, నిరంజన, సచ్చిదానందఘన స్వభావం మనలో జాగృతం కావడానికి సంకల్పం చేద్దాం. గురుపౌర్ణమి రోజు భగవాన్ వేదవ్యాసుడు బ్రహ్మ సూత్రాలు వ్రాయడాన్ని ఆరంభించాడు. ఈ రోజు నుండి సన్యాసి, త్యాగి, సంత్, జతి, జోగి 4 నెలలు చతుర్మాసం చేస్తారు, ఏకాంతంలో స్వాధ్యాయం అనగా 'స్వ' ను అధ్యయనం చేస్తారు, శాస్త్ర అధ్యయనం చేస్తారు, తత్త్వజ్ఞానం మరియు ఉపనిషత్తుల చింతన చేసి కల్పిత ప్రాపంచిక ఆకర్షణలను దూరంగా విసిరి పారేస్తారు. నువ్వు కూడా ఈ మహాపర్వ శుభ ఆగమనం సందర్భంగా దృఢత్వంతో పాటు శుభ సంకల్పం చెయ్యి 'దృఢత్వంతో ధ్యానం చేస్తాను, జపం చేస్తాను, మంత్ర అనుష్ఠానం చేస్తాను. చిత్తాన్ని ఆకర్షించే విషయ వికారాలను అణగద్రొక్కి ఆ పరమాత్మ నిధి యొక్క తరగని భండారం దాకా చేరుకుంటాను.' ఈ దృఢ సంకల్పం చేసుకోవడంతోనే ప్రకృతిలో తరగని ఏ జ్ఞాననిధి నిండి ఉందో, నీ చైతన్య స్వరూపంలో అద్భుతమైన రసం, ప్రేమ ఏవైతే నిండి ఉన్నాయో నీ హృదయం ఆ అమర ఆనందంతో, జ్ఞాన–ప్రసాదంతో, ప్రేమ– ప్రసాదంతో, ఆత్మరసంతో పరితృప్తం కావడం మొదలౌతుంది అలాగే దానిలో అమరత్వం యొక్క గీతాలు ప్రతిధ్వనిస్తాయి.

### పావన సందేశం

గురుపౌర్ణమి సందేశమేమిటంటే 'లఘు జీవితం నుండి పైకి లే. తినడం–త్రాగడం, సుఖదు:ఖాలకు గురికావడం అనేది కుక్కకు కూడా తెలుసు. దు:ఖం వస్తే దు:ఖహారియగు హరి యొక్క శరణుకు వెళ్ళు. దు:ఖితుడైన వ్యక్తి యొక్క దు:ఖం అనేది అతడు లోకం యొక్క సుఖంతో దు:ఖాన్ని అణచి ఉంచాలనుకున్నంత వరకు అది నిలిచి ఉంటుంది లేదా మోసం, కపటం చేసి సుఖంగా ఉండాలని కోరుకుంటాడు. దు:ఖహారియగు భగవంతుని శరణుకు వెళ్ళినట్లయితే, బ్రహ్మవేత్త ఆజ్ఞను అనుసరించి సత్సంగం విన్నట్లయితే, నిజాయితీతో వ్యవహరించినట్లయితే అతడి దు:ఖం నశించిపోతుంది.' అలాంటి గురుజ్ఞానం ప్రజలకు జీర్ణం కావాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం 5వ తరగతివారు 6 లోకి, 6లోని వారు 7వ తరగతిలోకి... ఈ విధంగా విద్యార్థులు ముందుకు వెళతారు అలాగే వ్యాపారులు దీపావళి రోజులలో లెక్కలను–పద్దులను చూసుకుంటారు 'దేని వలన వ్యాపారంలో లాభం కలిగింది అలాగే ఏవి మిగిలి ఉండిపోయాయి ?'

అలాగే సాధకులకై గడచిన సంవత్సరపు ఆధ్యాత్మిక ఉన్నతికి చెందిన లెక్కలను చూసుకునే, నూతన సంవత్సరంలో ఇంకా ఉన్నతమయ్యేందుకు సంకల్పించుకునే రోజు గురుపౌర్ణమి మహాపర్వమౌతుంది. ఈ సందర్భంగా గురువు పాత సాధకులకు కొన్ని క్రొత్త ఉన్నతమైన సాధనలు చెబుతారు.

### గురుపౌర్ణమి సందర్భంగా నూతన సాధన-ప్రయోగం

ఎలాంటి క్రియ లేకుండా, ఎలాంటి సంగ్రహం లేకుండా మీ జీవితాన్ని ఆరోగ్యంగా, సుఖంగా, గౌరవనీయంగా చెయ్యడంలో ఎంతో సహాయ పడుతుంది ఈ ప్రయోగం. ఎంతో సరళమైన, ఎంతో సామర్థ్యదాయకమగు సాధన మరియు మీరంతా చెయ్యవచ్చు. 'ఇది లేకుండా నేను ఉండలేను... టీ, పాన్-మసాలాలు లేదా మద్యం లేకుండా ఉండ లేను...' - ఈ బలహీనతలన్నీ తొలగిపోతాయి.

ఉదయాన నిద్ర నుండి మేల్కొన్నప్పుడు కొంత సేపటి దాకా శాంతంగా కూర్చుని కేవలం 5 ని॥లు ఈ సాధన-ప్రయోగాన్ని చెయ్యండి :

**గురుమంత్రాన్ని జపించి మళ్ళీ మౌనంగా కూర్చోండి అలాగే నాసాగ్ర దృష్టిని కలిగి ఉండండి లేదా భగవంతుడు లేదా సద్గురువు శ్రీచిత్రాన్ని తదేకంగా చూస్తూ తరువాత కళ్ళను మూసి నాసాగ్ర దృష్టిని కలిగించుకోండి.** ముక్కు అగ్రభాగాన్ని నాసాగ్రం అని అనరు, ముక్కు యొక్క మూలం అనగా రెండు నేత్రాల మధ్యలో (భ్రూమధ్యంలో) ఎక్కడైతే తిలకం దిద్దబడుతుందో దానిని నాసాగ్రం అంటారు. అక్కడ చూడండి, కళ్ళపైన ఒత్తిడిని పడనీయకండి. బయటి నుండి అక్కడ కనిపించదు అయితే అక్కడ చూసే భావంతో మీ దృష్టి, మీ మనోవృత్తి అక్కడికి వస్తుంది. ఒకవేళ మనస్సు అటూ ఇటూ వెళితే - 'ఓం శాంతి, ఓం ఆరోగ్య, **ఓం శ్రీ పరమాత్మనే నమః...**' అలా చింతన చేస్తూ మౌనంగా ఉండిపోండి.

కొన్ని రోజుల అభ్యాసం వల్ల ఉదయాన నిద్ర నుండి మేల్కొన్నప్పుడు గురుమంత్ర సహితంగా ఈ సాధన ఆరంభమైపోతుంది అలాగే మీకు రోజంతా ఎలాంటి ఇబ్బంది లేకుండా, ఎలాంటి మోసం-కపటం, బానిసత్వం, ఫిర్యాదు, బాధ లేకుండా ఎలాగైతే బాపూజీకి కలుగుతుందో అలాంటి ఆనందమే ఆనందం మీకు కలుగుతుంది. మీ క్రియా శక్తిలో సత్త్వగుణం ఉంటుంది. ఒకవేళ తమోగుణం వచ్చినట్లయితే పెద్ద అనర్థాన్ని పుట్టిస్తుంది, సత్త్వగుణం వచ్చినట్లయితే సార్థక జీవితమౌతుంది. ఎవరైతే దీనిని సాధనగా భావిస్తారో ఆ సాధకుల క్రియాశక్తి, జ్ఞానశక్తి, ఆనందదాయినీ శక్తి యొక్క వికాసం జరుగుతుంది.

దీనిని 5 ని॥లు చేసిన తరువాత మీ శారీరక క్లేశాల విషయంలో - 'ఆరోగ్యం ఎలా ఉంది ? ఏది తినడం వల్ల అలా జరిగింది ? ఏది చెయ్యడం వల్ల బాగవుతుంది ?'... 'కొద్దిగా ఆలోచించారు. కుటుంబ-క్లేశాల గురించి, ఆర్థిక క్లేశాల గురించి కొద్దిగా సింహావలోకనం చేశారు అలాగే దాని నివృత్తి గురించి కొద్దిగా ఆలోచన చేశారు. తరువాత మనస్సులో ఆజ్ఞాచక్రంలోకి వెళ్ళారు, శాంతులయ్యారు. గురుమంత్రాన్ని జపించారు తరువాత భగవంతుడు లేదా సద్గురువుకు వదిలిపెట్టారు, తనంతటగా లోపలి నుండి ప్రేరణ లభిస్తుంది 'ఇది కర్తవ్యం, ఇది భోక్తవ్యం, ఇది త్యక్తవ్యం. ఇది చెయ్యి, ఇది చెయ్యకు, దీనిని ఉపయోగించు, దీనిని విడిచిపెట్టు...' దీనిని అనుసరించి ఎన్నో ఇబ్బందుల నుండి మీరు కాపాడుకుంటారు. 'భగవంతుడు ఆనంద స్వరూపుడు, జ్ఞానస్వరూపుడు... ఆ భగవదీయ జ్ఞానం మరియు ఆనందంలో నా గురుదేవులు రమణం చేస్తారు. నేను వారి వాడను, వారు నావారు... ఓం ఓం ఓం ఆనంద... ఓం శాంతి...' అలాంటి చింతన చేశారు తరువాత మౌనం. 'ఓం శాంతి... ఓం గురు... ఓం ఆనంద... ఓం మాధుర్యం...' తరువాత మౌనం. ఆ తరువాత మీ గురుమంత్రాన్ని జపించండి, మధ్య మధ్యలో మౌనం. **10-20 సెకండ్లు జపం, 10-20 సెకండ్లు మౌనం, 10-15 సెకండ్లు భావన...** తరువాత మనస్సు అటూ ఇటూ వెళితే 'హరి ఓంccc c... మ్...' అలాంటి నాదం చెయ్యండి అలాగే ఓంకారాన్ని భ్రూమధ్యంలో చూడండి. ఆ విధంగా కేవలం 5 నుండి 7 నిముషాలు చేస్తే ఎంతో చేసినట్లవుతుంది. తరువాత ముందుకు కొనసాగితే మంచిది అయితే ఆరంభంలో 5 నిముషాలు కూడా మంచి పని చేస్తుంది. అధికంగా చేస్తే అధిక లాభం.

హరి ఓంcccc... మ్... అలాంటి దీర్ఘ ఉచ్చారణ చేశారు తరువాత శాంతం, మౌనం, నిర్విచారం... ఎక్కడికి చేరుకోవాలో దాని భావనను ఇప్పటి నుండే చేసుకోండి. త్వరగా చేరుకోగలుగుతారు. ❐





## ఋషి ప్రసాద్ జయంతిని ఎలా జరుపుకుంటారు ?

దీని ఆరంభం యొక్క సువర్ణ చరిత్ర

ఋషి ప్రసాద్ జయంతి (జులై 13) సందర్భంగా విశేషం

గీత భగవంతుని హృదయమైనట్లుగానే 'ఋషి ప్రసాద్' పత్రిక పూజ్య గురుదేవుల హృదయం. ప్రతి సంవత్సరం గీతా జయంతి వలె ఋషి ప్రసాద్ జయంతి కూడా దేశ విదేశాలలోని ఆశ్రమాలు మరియు విభిన్న ప్రదేశాలలో ఎంతో ఆదరభావం, భక్తిభావం, పూజ్యభావంతో సాధకుల ద్వారా ఆనందోల్లాసాలతో జరుపుకోబడుతుంది. ఏ రోజు ఋషి ప్రసాద్ ప్రకటితమయ్యిందో ఆ రోజు గురుపౌర్ణమి. అలాంటి లోకప్రియ మరియు భక్తి, యోగం అలాగే జ్ఞానం యొక్క త్రివేణి స్వరూపమైన ఆధ్యాత్మిక మాస సత్ సాహిత్యపు జయంతిని జరుపుకునే అదృష్టం మనకందరికీ గత 31 సం॥ల నుండి లభిస్తూ వచ్చింది. ఈ సంవత్సరం జులై 13న 32వ జయంతి జరుపుకోబడుతుంది. సేవాభావులైన పరోపకారి పుణ్యాత్ములందరికీ మరియు పాఠకులకు ఋషి ప్రసాద్ జయంతి శుభాకాంక్షలు !

## 'ఋషి ప్రసాద్ జయంతి' యొక్క ఆరంభం

2009 నాటి మాట. భోపాల్‌లో గురుపౌర్ణమి నిమిత్తం పూజ్య బాపూజీగారి సత్సంగ మహోత్సవం జరుగుతూ ఉంది. 'శాస్త్రాలు మరియు సంత్-వచనాల సారరూపమైన సత్‌సాహిత్యం, సత్‌గ్రంథం 'ఋషి ప్రసాద్'ను ఎలా గౌరవించాలి ? ఉదాహరణకు జర్మనీకి చెందిన ప్రసిద్ధ కవి గేటే మహాకవి కాళిదాస్ రచించిన 'అభిజ్ఞాన శాకుంతలమ్' సాహిత్యాన్ని తలపైన పెట్టుకుని ఆనందమగ్నుడై రోడ్డపైన నాట్యం చేశాడు, అలాగే దానికంటే కూడా అధిక ఆధ్యాత్మికత మరియు జ్ఞానంతో నిండి ఉన్న ఋషి ప్రసాద్ సత్‌సాహిత్యాన్ని, సత్‌గ్రంథాన్ని తలపైన పెట్టుకుని అలాగే పల్లకీలో కూర్చోబెట్టి దీనికి సత్కారం, పూజ చేసి ఎప్పుడు మరియు దేని నిమిత్తం మన హృదయంలోని భావాలను తెలపాలి ? ఆరోగ్యకరమైన, సుఖమైన, గౌరవనీయమైన జీవితం యొక్క మార్గాన్ని చూపే ఈ అమృతధార మహిమను సమాజం ఎదుట ఎలా ఉంచాలి' ఈ సద్భావనతో నిండిన ఒక సాధక సోదరుడు పూజ్య బాపూజీగారి శ్రీచరణాలలో ప్రార్థించడం జరిగింది "గురుదేవా ! మనం సంవత్సరమంతా ఎన్నో పర్వాలు, ఉత్సవాలు జరుపుకున్నట్లుగానే మనం 'ఋషి ప్రసాద్ ప్రాగట్య దినోత్సవం' లేదా 'ఋషి ప్రసాద్ జయంతి'ని ఎందుకు జరుపుకోకూడదు ?"




పూజ్యశ్రీ అన్నారు : "బాగుంది ! తప్పకుండా జరుపుకోవచ్చు. ఎలా జరుపుకుందాం ?"

"సాయి ! మీ కృపతో సత్సంగ-సత్‌శాస్త్రాల ప్రసాదంగా మేము తెలుసుకున్నదేమిటంటే గురుపౌర్ణమి మహాపర్వం అన్ని పండుగలలో శిరోమణి అని. ఈ రోజున జ్ఞానదాత గురుదేవుల పట్ల కృతజ్ఞతను గుర్తుచేసుకుని వారిని పూజించడం వల్ల శిష్యుడు సంవత్సరంలోని అన్ని వ్రతాలు-పర్వాల పుణ్యాల సంపూర్ణ ఫలాన్ని పొందుతాడు.

ఒకవేళ ప్రతి ఒక్క సాధకుడు తన జ్ఞానదాత గురుదేవుల జ్ఞానం మరియు కృప పట్ల కృతజ్ఞతను తెలుపుకోవడానికై ప్రతి సంవత్సరం ఋషి ప్రసాద్ ప్రాగట్య దినోత్సవం అనగా గురుపౌర్ణమి నిమిత్తంగా ఋషి ప్రసాద్‌కు కనీసం 1 సభ్యుడిని చేస్తే దీనితో ఒకే నెలలో వేలాది-లక్షలాదిమంది సభ్యులుగా అవుతారు అలాగే వారు ఒకటి లేదా అధిక సంవత్సరాల దాకా గురుజ్ఞానంతో లాభాన్వితులౌతారు. ఒక శిష్యుడు లేదా భక్తుని కొరకు ఇది ఎంతో ఉన్నతమైన కృతజ్ఞత-స్మరణ అవుతుంది - అలాంటి ఆలోచన నా హృదయంలో కలిగింది. సత్‌శాస్త్రాలకు పూజ చేస్తారు మరియు శోభాయాత్రను

నిర్వహిస్తారు అలాగే ఈ రోజున మనం ఋషి ప్రసాద్‌ను పూజిద్దాం, శోభాయాత్రను నిర్వహిద్దాం."

గురుదేవులు అన్నారు : "ఎంత గొప్ప మాట ! ఎంతటి శుభ చింతన !"

గురుదేవులు ఆ సాధకుని ఈ శుభ చింతనను మండపంలో ఉన్న శ్రోతలందరి వద్దకు చేర్చడానికి అనుమతినిచ్చారు. పరిణామంగా సత్సంగం యొక్క అదే చరణంలో వేలాదిమంది సభ్యులుగా చేరారు అలాగే 2009 నుండి పూజ్య బాపూజీగారి ఆశీర్వా దంతో గురుపౌర్ణమి యొక్క పావన పర్వదినాన 'ఋషి ప్రసాద్ జయంతి' జరుపు-కోవడం ఆరంభమయ్యింది.

## అలాంటి యుక్తి మరియు అలాంటి భావాలను కలిగి ఉంటే తప్పకుండా సభ్యులుగా అవుతారు

పూజ్య బాపూజీగారి ఋషి ప్రసాద్ యొక్క సభ్యత్వాన్ని పెంచడానికై పూజ్య బాపూజీగారు క్రొత్త క్రొత్త యుక్తులను చెప్పి ఉత్సాహాన్ని పెంచుతూ ఉంటారు. ఢిల్లీ ఆశ్రమంలోని విశాల్ భాయి, ఎవరైతే 1998 నుండి ఋషి ప్రసాద్ సేవలో నిమగ్నమై ఉన్నాడో, అతడు పూజ్య బాపూజీగారి సాన్నిధ్యంలో గడిపిన దివ్య జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఇలా చెబుతాడు :




2006 సం॥ నాటి మాట. పూజ్యశ్రీ అహమదాబాద్ ఆశ్రమంలో ఉత్తరాయణ శిబిరం సందర్భంగా ఋషి ప్రసాద్ సమ్మేళనంలో సేవాధారులకు మార్గదర్శనాన్ని ఇస్తూ సేవలో వచ్చే సమస్యలకు పరిష్కారం చూపిస్తూ ఉన్నారు. పూజ్యశ్రీ అన్నారు : "ఋషి ప్రసాద్‌కు చెందినవారు ఏమైనా అడగాలనుకుంటే వారికి మైక్‌ను ఇవ్వండి."

ఒక సోదరుడు అడిగాడు : "గురుదేవా ! మేము 'ఋషి ప్రసాద్ సభ్యత్వ అభియానం' కొరకు వెళ్ళినప్పుడు ఎవరైనా కఠోరంగా మాట్లాడి సభ్యులుగా కావడానికి తిరస్కరిస్తే మేము ఏం చెయ్యాలి ?"

బాపూజీ కొన్ని క్షణాలు శాంతులై తరువాత చిటికె వేస్తూ అన్నారు : "నాకు ఒక యుక్తి తెలిసింది ! ఋషి ప్రసాద్‌కు క్రొత్త సభ్యులుగా చేసేవారికి కూడా చెప్పండి. అభియానం సమయంలో తులసి గోలీల ఒకటి రెండు ప్యాకెట్లను దగ్గర పెట్టుకోండి, ఎక్కడికి వెళ్ళినా, చెప్పండి 'ఈ గోలీని కొద్దిగా తిని చూడండి. దీనిలో తులసి గింజలు ఉంటాయి, అలాంటి గోలీలు భారత దేశంలో ఎక్కడా తయారు కావు. మీరు నోటిని తీపి చేసుకోండి, ప్రసాదం !' తరువాత ఋషి ప్రసాద్‌కు సభ్యులుగా చెయ్యండి. మోదు వారిన మాటల కంటే మధుర గోలీలను తినిపించండి. ఎవరైనా ఏదైనా అనడానికి ముందే అతడి నోటిని తీపి చేయండి."

మండపంలో కూర్చున్న వారంతా గురుదేవుల ముఖారవిందం నుండి ఈ యుక్తిని విని ఆనందంలో మునిగి పోయారు. తరువాత పూజ్యశ్రీ తులసి గోలీల సేవనం వల్ల కలిగే ఆరోగ్య లాభాలను చెప్పి సేవాధారులకు తులసి గోలీల యొక్క 1-1 ప్యాకెట్‌ను ప్రసాద రూపంగా ఇప్పించారు.

ఇంకా పూజ్యశ్రీ ఇలా చెప్పారు : "ఉదయాన పడక నుండి నేలపైన కాలు పెట్టడానికి ముందే దానికి నమస్కారం చెయ్యండి. తరువాత శాంత చిత్తులై తమ ఇష్టదైవాన్ని స్మరించి మంత్రజపం చేసి ముక్కు ఏ వైపు నుండి శ్వాస నడుస్తూ ఉందో ఆ వైపు చేతిని ముఖం యొక్క ఆ వైపు భాగంపైన త్రిప్పండి అలాగే అదే వైపు కాలును భూమిపైన మొదట మోపినట్లయితే కోరుకున్నవి సఫలమౌ-తాయి. అనగా కుడి ముక్కు పుటలం నడుస్తూ ఉంటే కుడికాలును అలాగే ఎడమవైపు నడుస్తూ ఉంటే ఎడమ కాలిని భూమిపైన మొదట మోపండి.

మంత్రజపం చేసే సమయంలో సంకల్పం చెయ్యండి నేడు మేము అభియానంలో ఇంత మందిని సభ్యులుగా చేరుస్తాము. సేవ కొరకు వెళ్ళే సమయంలో ఏ స్వరం నడుస్తూ ఉంటుందో ఆ వైపు కాలును ముందు పెట్టాలి. 'ఎదుటివారిలో నా ప్రియమైన భగవంతుడు ఉన్నాడు, నా యొక్క ఆత్మయే' అలాంటి భావాన్ని కలిగి ఉంటే అతడు తప్పక సభ్యుడిగా మారతాడు."





### సావధానమే సాధన

పూజ్య బాపూజీగారి సిద్ధాంతం 'సావధానమే సాధన.' సేవలో మనం అజాగ్రత్తతో మెలిగితే మన ఉన్నతి కొరకు పూజ్యశ్రీ మనల్ని వెంటనే అప్రమత్తం చేసేవారు.

2007లో అహమదాబాద్ ఆశ్రమంలో ఋషి ప్రసాద్ సమ్మేళనంలో మేము 18-20 మంది సోదరులం ఒక్కొక్కరం ఋషి ప్రసాద్ సేవ గురించి వేరు వేరు విషయాలపైన మాట్లాడుతూ ఉన్నారు. ఒక సోదరుడు కొద్దిగా అత్యుత్సాహంలోకి వచ్చి మాట్లాడసాగాడు. పూజ్య బాపూజీగారు ఆ సమయంలో వ్యాసపీఠం వెనుక నిలబడి ఉన్నారు. పూజ్యశ్రీ ఆ మాటలను విని వ్యాసపీఠంపైకి వచ్చి స్నేహ పూర్వకంగా తెలియజెబుతూ ఇలా అన్నారు : 'వక్త మధురభాషియై ఉండాలి. ప్రజల సమయం వృథా కాకుండా ఉండే విధంగా సారగర్భిత మాటలను మాట్లాడాలి. రాజకీయ నాయకుల ఉపన్యాసంలా ఉండ కూడదు. తక్కువ సమయంలో అధికంలో అధికంగా ప్రజలు సేవలో జోడింపబడేలా మాట్లాడాలి."

'ఎదుటివారిలో నా భగవంతుడు ఉన్నాడు, నా ఆత్మయే' అలాంటి భావాన్ని కలిగి ఉంటే అతడు తప్పక సభ్యుడిగా మారతాడు."

తరువాత ఒక సోదరుడు క్రొత్త సభ్యులను తయారు చెయ్యడం కోసం పాత సంచికలకు చెందిన ఋషి ప్రసాద్‌ను వితరణం చేసే పద్ధతిని చెబుతూ ఉన్నాడు. అతడు 'మనం పాత ఋషి ప్రసాద్‌లను ఫలానా తారీఖు నుండి పంచిపెట్టాలి' అని చెప్పడం జరిగింది.

పూజ్యశ్రీ అన్నారు : "సూర్యుడు పాతవాడు కాలేదు, రామాయణం, మహాభారతం పాతవారు కారు, అలాగే ఋషి ప్రసాద్ ఎన్నడూ పాతది కాదు. దీని ఏ జ్ఞానమైతే ఉందో అది ముఖ్యంగా ఆధ్యాత్మికం, త్రికాలబాధితంగా ఉంటుంది అనగా మూడు కాలాలలో అది బాధితం కాదు, ఎల్లప్పుడూ యథాతథంగా ప్రభావశాలిగా, హితకారిగా నిలిచి ఉంటుంది.'పాత' స్థానంలో 'పూర్వ ఋషి ప్రసాద్' లేదా 'పూర్వ సంచిక' అని చెప్పండి. ఋషి ప్రసాద్‌లో ఎలాంటి ఎలాంటి మాటలు వస్తాయంటే క్రొత్త వారెవరైనా ఒక్కసారి చదివితే వారికి సభ్యులుగా మారే ఆలోచన కలుగుతుంది, లేదంటే కనీసం ఋషి ప్రసాద్‌ను తీసుకునే ఆలోచన తప్పకుండా కలుగు-తుంది. అందుకే పూర్వ సంచికలను ఎక్కడైనా పంచిపెట్టడం జరుగుతూ ఉంది, ఎంతో మంచి ప్రయోగం. అందరూ తమ తమ ప్రాంతాలలో పూర్వ సంచికలను పంచిపెట్టవచ్చు."

### ఋషి ప్రసాద్ వారి కొరకు ముఖ్యమైన మాట

ఒకసారి గురుదేవుల సాన్నిధ్యంలో ప్రశ్నోత్తరి జరుగుతూ ఉంది. ఒక సోదరి పూజ్యబాపూగారితో అన్నది : "గురుదేవా ! నేను ఋషి ప్రసాద్ సేవ చెయ్యాలనుకుంటున్నాను కానీ నేను శారీరకంగా అనారోగ్యంతో ఉంటాను, నాకు కొద్దిగా ఆశీర్వాదం కావాలి."

పూజ్యశ్రీ అన్నారు : "మంచిది, ఆరోగ్య మంత్రాన్ని జపించాలి అలాగే ఒక చిటికెడు తులసి గింజలను ఆదివారం తప్పించి సేవాధారులందరూ తీసు-కోవాలి. తులసి గింజలను మిక్సీలో కొద్దిగా నూరి ఒక చిటికెడు చూర్ణాన్ని ఒక గంటపాటు నీటిలో ఉంచి తీసుకోవాలి. దీనితో ఆయుష్షు పెరుగుతుంది, రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది, వృద్ధాప్యం తొలగిపోతుంది, క్రొత్త కోశికలు తయారౌతాయి అలాగే రోగ కణాలు ప్రోగు కావు. లేదంటే తమలపాకులో ఒక చిటికెడు తులసి విత్తనాల చూర్ణాన్ని వేసి మధ్యాహ్నం నమిలి తినండి. ఇది ఋషి ప్రసాద్ వారి కొరకు ముఖ్యమైన విషయం."

వేరొక సోదరి అడిగింది : "గురూజీ ! ఎవరికైనా జన్మదినోత్సవం, వార్షికోత్సవం మొదలైన వాటిల్లో కానుకగా ఋషి ప్రసాద్ సభ్యత్వాన్ని ఇవ్వవచ్చా ?"

పూజ్యశ్రీ అన్నారు : "ఇవ్వవచ్చు, ఎంతో సంతోష కరమైన మాట. ఇది ఎంతో క్రొత్త మాట, ఎంతో గొప్ప మాట. దీని వల్ల సంవత్సరమంతా అతడికి కానుక యొక్క రుచి లభిస్తూ ఉంటుంది. బహుమతులను ఇవ్వడం లేదా జన్మదినోత్సవం సందర్భంగా ఏదైనా వస్తువును ఇవ్వడం, దీనికి బదులుగా వారిపేరు మీద ఋషి ప్రసాద్ సభ్యత్వం యొక్క రసీదును నింపి, మేము మీకు

ఈ బహుమతిని ఇస్తున్నాం అని చెప్పండి."

"అలాగే గురుదేవా !"

"నీ ఋషి ప్రసాద్ సభ్యత్వం యొక్క క్రమసంఖ్య ఏమిటి ?"

"గుర్తు లేదండి, జ్ఞాపకశక్తి చాలా బలహీనంగా ఉంది,"

"జ్ఞాపకశక్తి బలహీనంగా ఉంటే తులసికి చెందిన 11 ఆకులను మరియు కొద్దిగా పటికబెల్లాన్ని తింటే అది పెరుగుతుంది. అలాగే అంగిటకు నాలుకను తగిలించి ఏదైనా విషయాన్ని గుర్తుపెట్టుకుంటే అది గుర్తుండిపోతుంది."

ఇంకొక సోదరి పూజ్యశ్రీతో అన్నది : "గురుదేవా ! ఎవరైనా స్వచ్ఛమైన మనస్సుతో ఋషి ప్రసాద్ సేవ చేసినట్లయితే అతడికి వారిని-వీరిని ఏదైనా అడగాల్సిన అవసరం ఉండదు, అతడికి ఏదైనా చెయ్యాల్సిన అవసరమే ఉండదు, గురుదేవులు తమంతట తాము ప్రకటితమై వారికి మార్గదర్శనం చేస్తారు. ఇది నాకు గట్టి అనుభవం. నా బాపూజీ నాకు ఏదైతే ఇచ్చారో నేను దానిని వర్ణించలేను."

గురుదేవులు అన్నారు : "పూర్తిగా ఖచ్చితమైన మాట, శభాష్ !"

కరుణ-వరుణాలయులైన పూజ్య బాపూజీ మన ఆత్మోన్నతి కొరకు మనకు సహజంగానే ఆత్మజ్ఞానాన్ని అందించారు, దానితోపాటు ఋషి ప్రసాద్ ద్వారా ఋషి-మునుల దివ్య జ్ఞానాన్ని ఇంటింటికీ చేర్చే ఏర్పాటును కూడా చేశారు. సత్సంగం, సత్ చింతన, సత్ కర్మ, అద్వైత మాధుర్యమయమగు భక్తి మరియు శారీరక ఆరోగ్యం, మానసిక ప్రసన్నత ద్వారా వ్యవహారంలో మరియు పరమార్థంలో సాఫల్యానికి చెందిన యుక్తులను కూడా తెలిపారు.

అందరికీ విన్నవించుకునేదేమిటంటే రాబోయే గురుపౌర్ణమి పావన పర్వ దినాన ఋషి ప్రసాద్ జయంతి నిమిత్తం సేవాభావులైన పుణ్యాత్ములందరూ సుఖమైన, ప్రశాంతమైన మరియు ఆరోగ్యకరమైన సందేశాన్ని ఇచ్చే పూజ్యశ్రీగారి హృదయవాణి 'ఋషి ప్రసాద్'ను అత్యధికుల దాకా చేర్చే సంకల్పంతో మీరు ఈ సేవ అనే పుష్పంతో గురుదేవులను పూజించండి. ❒

## దుర్లభమైన అలాంటి మహాపురుషులు నాకు సద్గురువుగా లభించారు

(గత సంచిక తరువాయి భాగం)

పూజ్యబాపూజీగారి యొక్క పావన సాన్నిధ్యంలో గడిచిన కాలంలోని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ శ్రీ రామా భాయి ఇంకా ఇలా చెబుతాడు :

పూజ్య బాపూజీ జీవిత-సంఘటనలు

### "ఇంకా మరణించలేదు, బ్రతికే ఉన్నాడతడు"

2012 నాటి మాట. ఐమ్మా ఆశ్రమంలో ఒక సోదరుడు షామియానా (టెంట్) వేసే సేవలో ఉన్నాడు. రాత్రి సుమారు 2:30 గంటలకు అతడు పెద్దగా అరిచాడు. అక్కడివారు లేచి చూడగా ఒక నల్లని విష సర్పం అక్కడ ప్రాకుతూ కనిపించింది. అది అతడిని కాటువేసింది. డాక్టరు వద్దకు తీసుకు వెళ్ళగా డాక్టరు అన్నాడు : "ఇతడు చనిపోయాడు. ఇతడి దహన సంస్కారాలు చెయ్యండి."

అతడి మొత్తం శరీరం నీలం రంగులోకి మారిపోయింది. ఉదయాన 8-9 గంటలకు బాపూజీ గారి దాకా వార్త చేరింది. పూజ్య గురుదేవులు అహమదాబాద్ ఆశ్రమ వ్యాసపీఠం నుండి అన్నారు : "లేదు-లేదు, ఇంకా చనిపోలేదు, బ్రతికే ఉన్నాడతడు." అలాగే ఒక మంత్రాన్ని ఇచ్చి రావిచెట్టు ఆకుల ప్రయోగాన్ని* చెప్పారు. వారు పూజ్య బాపూజీగారు చెప్పిన విధంగా ఆ ప్రయోగాన్ని మరియు మంత్రజపాన్ని చేశారు. కొద్ది సమయంలోనే ఎలాంటి అద్భుతం జరిగిందంటే ఎవరి గురించి డాక్టరు 'కాల్చేయండి' అని అన్నాడో ఆ సోదరునికి గురుకృపతో జీవన దానం లభించింది. ఎక్కడైతే విజ్ఞానం మరియు లౌకిక జగత్తుకు చెందిన గొప్ప గొప్ప సాధనాలు కూడా విఫలమౌతాయో, అక్కడ బ్రహ్మనిష్ఠ గురుదేవులు చెప్పిన సహజ ఉపాయం మరియు వారి అహైతుకీ కృప సహజంగానే సంకటాల నుండి బయటకు తెస్తాయి.

* పాము విషాన్ని తొలగించడంలో అద్భుతంగా లాభాన్ని కలిగించే రావిచెట్టు ఆకుల ప్రయోగానికి చెందిన సమాచారానికై చదవండి ఆశ్రమం నుండి ప్రచురితమయ్యే పుస్తకం 'ఆరోగ్యనిధి, భాగం-1', పేజీ 117)





## శిష్యులందరూ రక్షణ పొందుతారు, సర్వవ్యాప్తులైన సద్గురువు కాపాడతారు

ఇది కూడా 2012 నాటి సంఘటనే. ఫరీదాబాద్‌లో పౌర్ణమి సందర్భంగా పూజ్య బాపూజీగారి సత్సంగ మహోత్సవం ఉంది. సత్సంగం ఆశ్రమానికి 5-6 కి.మీ. దూరంలో దశరా మైదానంలో ఉంది. నేను సత్సంగ-ప్రదేశంలో సేవలో ఉన్నాను. బాపూజీగారు ఆశ్రమంలో విడిది చేసి ఉన్నారు. నేను రాత్రి సుమారు 10 గంటలకు సేవను పూర్తి చేసుకుని ఆశ్రమానికి వచ్చాను. వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. గాలి దుమారం-తుఫాను మొదలయ్యింది. నేను ఆశ్రమం లోపలికి రాగా నాకు స్పీకరు నుండి పూజ్యశ్రీ గారి మాటలు వినిపించాయి, గురుదేవులు వ్యాసపీఠం నుండి అంటూ ఉన్నారు : "అరే ! దంచు, దంచు, దంచు, ఇంకా ఇక్కడ దంచు... పోయింది, ఇది పోయింది."

ఎక్కడైతే విజ్ఞానం మరియు లౌకిక జగత్తుకు చెందిన గొప్ప గొప్ప సాధనాలు కూడా విఫలమౌతాయో, అక్కడ బ్రహ్మనిష్ఠ గురుదేవులు చెప్పిన సహజ ఉపాయం మరియు వారి అహైతుకీ కృప సహజంగానే సంకటాల నుండి బయటకు తెస్తాయి.

గురుదేవులు అలా అనగానే అదే సమయంలో మైదానం నుండి ఫోను వచ్చింది ఇక్కడ మండపం అంతా పడిపోయింది. నేను వెంటనే అక్కడికి వెళ్ళి చూడగా మండపం కనిపించడమే లేదు. అన్ని వైపులు, అన్ని స్పీకర్లు మరియు పరదాలు పడిపోయి ఉన్నాయి. కేవలం పూజ్య గురుదేవుల వ్యాసపీఠం సురక్షితంగా ఉంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే అది రాత్రి సమయం, మండపంలో వేలాదిమంది నిద్రిస్తూ ఉన్నారు, దానిలో కరెంటు తీగలు, స్పీకర్లు మొదలైనవి ఉన్నాయి కానీ ఎవరిపైనా ఒక్క స్పీకరు కూడా పడలేదు అలాగే ఎలాంటి దుర్ఘటనా జరగలేదు. ఆ రోజులలో మండపం సమీపంలోనే ఒక క్రొత్త ఆసుపత్రి యొక్క నిర్మాణం పూర్తి గావించబడింది. గురుదేవుల కృపతో అక్కడ రాత్రికి రాత్రి అందరికీ ఉండడానికి ఏర్పాట్లు జరిగాయి. రెండవ రోజున ఉదయం వరకు క్రొత్త మండపం కూడా తయారయ్యింది అలాగే అందరికీ గురుదేవులు పౌర్ణమి దర్శనం, సత్సంగం యొక్క లాభం కూడా లభించింది.

'శిష్యులందరూ రక్షణ పొందుతారు, సర్వవ్యాప్తులైన సద్గురువు కాపాడతారు ॥' నాకు 'శ్రీ ఆశా రామాయణ్‌జీ' యొక్క ఈ పంక్తులు జీవన వ్యవహారంలో సాకారమౌతూ ఉండడాన్ని చూసే అదృష్టం లభించింది.

ఇక్కడ ఎవరికైనా ఇలా అనిపించవచ్చు 'పూజ్య బాపూజీ గారు జరగబోయే దానిని ఎందుకు ఆపలేక పోయారు ?' సాధారణంగా అలాంటి మహాపురుషులు ప్రకృతి కార్యాలలో చేతులు పెట్టరు, ఈ లోకం అనేది వారికి ఆత్యంతిక మిథ్యగా అనిపిస్తుంది. వారి యొక్క అనుభవంలో ఇది కేవలం మాయ యొక్క విలాసం, వినోదం, ఆట, స్వప్నతుల్యం. వారికి లోకం పట్ల సత్య బుద్ధి ఉండదు అందుచేతనే దానిలో మార్పులు చేర్పులు చెయ్యడంలో వారికి ఎలాంటి ప్రత్యేకమైన అభిరుచీ ఉండదు. ఎప్పుడైనా పరవశం కలిగితే అది వేరే మాట.

### వారి ప్రతి మాటలో నిగూఢమైన రహస్యం ఉంటుంది

మాట్లాడేటప్పుడు గొంతులో నాకు కుడివైపు ఎంతో నొప్పి కలిగేది. నాకు ఎందువలన నొప్పి కలుగుతూ ఉందనేది తెలియరాలేదు. నేను ఆలోచనలో పడ్డాను 'ఏం చేస్తే ఈ నొప్పి తగ్గిపోతుంది ?'

ఒకసారి నేను అనుష్ఠానం చెయ్యడానికి హరి-

(25వ పేజీలోని శేష భాగం)



# విద్యార్థి సంస్కారాలు



## నిస్వార్థ కర్మ యొక్క బలం

– పూజ్య బాపూజీ

(352 సంచికలో మీరు చదివారు ఒక పేద వితంతువు యొక్క కుమారుడు రాజుతో మాట్లాడాలనుకుంటాడు. అతడి తల్లి అతడికి రాజమహల్‌లో నిస్వార్థ భావంతో పని చేసే ఉపాయం చెబుతుంది అలాగే అతడి నిస్వార్థ సేవ యొక్క సుగంధం రాజు దాకా చేరుకుంటుంది, ఆ తరువాత...)

రాజు అడిగాడు : "నువ్వు నా వ్యక్తిగత సేవ చేస్తావా "

బాలుడు అంటాడు : "తప్పకుండా, అది నా అదృష్టం !"



వ్యక్తిగత సేవ చేస్తూ చేస్తూ ఎప్పుడైనా ఏదైనా ప్రశ్న తలెత్తేది, ఏదైనా జవాబు దొరికేది... అలా చేస్తూ చేస్తూ ఆ యువకుడి బుద్ధి కొద్దిగా వికసించింది కూడా. పెద్దలతో ఉండడం వల్ల పెద్దరికం కూడా రాసాగింది లోపల.

రాణి ఎదుట రాజు అతడి గురించి ప్రశంసించాడు "నెలలు గడిచాయి, ఆ అబ్బాయి ఎన్నడూ నిరాశకు గురికాలేదు, అతడు ఎన్నడూ ఫిర్యాదు కూడా చెయ్యలేదు."

**లక్ష్యంలో నడిచేవారు ఫిర్యాదు చెయ్యరు ।**
**ఫిర్యాదు చేసేవారు లక్ష్యాన్ని చేరుకోలేరు ॥**

రాజు రాణితో అన్నాడు "ఈ పవిత్ర హృదయం కలిగిన పిల్లవాడిని నువ్వు కావాలనుకుంటే అంత:పురంలో పెట్టుకోవచ్చు."

అంత:పురంలో ఆ బాలుడు ఉండదానికి లభించింది అలాగే రాణి హృదయం మాతృభావాన్ని కలిగి ఉండేది. బాలుడు ఎంతో ఉత్సాహంతో సేవ చేసేవాడు. 15 రోజులు గడిచాయి, నెల గడిచింది, రెండు నెలలు గడిచాయి కానీ ఏదీ తీసుకునే మాటే లేదు ! ఇక క్రమ క్రమంగా ఇనుప పెట్టె తాళాలను ఇవ్వడం జరిగింది, విశ్వాసం కలిగింది. త్యాగులకు ఇనుప పెట్టె తాళాలు లభిస్తాయి.

రాజు-రాణికి సంతానం లేదు. వారు ఇలా మాట్లాడుకున్నారు : "భోగవాంఛలు లేదా అహంకారం అనేవి లేని ఇలాంటి బుద్ధిమంతుడైన బాలుడు లభించాడు. ఇతడిని దత్తత ఎందుకు తీసుకోకూడదు ?"

ఇద్దరూ కలిసి పిల్లవాడిని అడిగారు : "నువ్వు మా కుమారుడిగా ఉంటావా ?"

అతడన్నాడు : "మీ కుమారుడినే. నాకు ఎలాంటి ఇబ్బందీ లేదు, నేను దీనిని నా అదృష్టంగా భావిస్తాను."

రాజు-రాణి అతడిని తమ యొక్క దత్త పుత్రునిగా స్వీకరించారు. ఉత్సవం జరుపబడింది, రాజ్యంలో ఊరేగింపు బయలుదేరగా అతడు రాజుతో రాజకుమారునిగా బయలుదేరాడు. సమూహం ప్రోగయ్యింది, దర్శనం చేసుకోవడానికి అతడి తల్లి కూడా నిలబడి ఉంది.

బాలుడు రాజుతో అన్నాడు : "నాన్నగారూ ! అనుమతినివ్వండి, నా తల్లి చరణాలకు నమస్కారం చేసి వస్తాను. దత్తత తీసుకున్న ఆ తల్లికి నా నమస్కారాలు అయితే ఎవరైతే మీ వంటి తండ్రిని అలాగే రాణీమాత వంటి తల్లిని ఇప్పించిందో అలాంటి తల్లి చరణాలకు నమస్కారం చేసి వస్తాను."

రాజు సంతోషించాడు. బాలుడు వెళ్ళి తల్లి చరణాలకు నమస్కరించి వచ్చాడు.

బాలుని తల్లి అంది : "నాయనా ! ఏ రాజుతో రెండు నిముషాలు కూడా మాట్లాడలేకపోయావో ఇప్పుడు అతడి గద్దె మీద కూర్చున్నావు అతడికి సమానంగా, ఏమిటి విషయం !" →





## గురు-వచనాల పట్ల అవిశ్వాసానికి ఫలం

గుర్ కేం బచన్ ప్రతీతి న జేహీ ।
సపనేహుఁ సుగమ్ న సుఖ్ సిధి తేహీ ॥

'గురువు వచనాలలో విశ్వాసం లేనివారికి సుఖం మరియు సిద్ధి అనేవి స్వప్నంలో కూడా సుగమం కావు.' (శ్రీ రామచరిత. బా.కాం. : 79.4)

## విద్యాలాభం కొరకు మంత్రం

'ఓం ఐం హ్రీం శ్రీం క్లీం వాగ్వాదిని సరస్వతి మమ జిహ్వాగ్రే వద వద ఓం ఐం హ్రీం శ్రీం క్లీం నమః స్వాహా ।' ఈ మంత్రాన్ని జూన్ 16, 2022న మధ్యాహ్నం 12:37 నుండి రాత్రి 11:45 దాకా లేదా జూన్ 17, 2022న ప్రాత:వేళ 3 నుండి ఉదయం 9:56 గంటల దాకా 108 సార్లు జపించండి అలాగే మళ్ళీ మంత్రజపం తరువాత అదే రోజు రాత్రి 11 నుండి 12 గంటల మధ్య నాలుకపైన ఎర్ర చందనంతో 'హ్రీం' మంత్రాన్ని వ్రాయండి లేదా జులై 13, 2022న రాత్రి 11:18 నుండి రాత్రి 11:45 గంటల దాకా 108 సార్లు సార్లు జపించండి, ఆ పైన మంత్రజపం తరువాత అదే రోజు రాత్రి 11:30 నుండి 12 గంటల మధ్య నాలుకపైన ఎర్ర చందనంతో 'హ్రీం' మంత్రాన్ని వ్రాయండి. ఎవరి నాలుకపైన ఈ మంత్రాన్ని ఈ విధానంతో వ్రాయడం జరుగుతుందో వారికి విద్యాలాభం మరియు అద్భుతమైన విద్వత్తు యొక్క ప్రాప్తి జరుగుతుంది.

## గ్రంథాలతో కాదు, సద్గురువుతో జరుగుతుంది ఆధ్యాత్మిక జాగృతి



– స్వామీ వివేకానందుడు

గ్రంథాల అధ్యయనంతో అప్పుడప్పుడు మనకు వాటి వల్ల ఆధ్యాత్మిక సహాయం లభిస్తుందనే భ్రమలో పడతాము అయితే ఒకవేళ మనం మనపైన గ్రంథాల అధ్యయనం వల్ల పడే ప్రభావాన్ని విశ్లేషించుకుంటే తెలిసి వచ్చేదేమిటంటే అధికంలో అధికంగా మన బుద్ధిపైననే వాటి యొక్క ప్రభావం పడిందని, మన అంతరాత్మపైన కాదని. ఆధ్యాత్మిక వికాసం కొరకు ప్రేరక శక్తి రూపంలో గ్రంథాల అధ్యయనం సరిపోదు ఎందుకంటే నిజానికి మనం సాధారణంగా అన్ని ఆధ్యాత్మిక విషయాలపైన అత్యంత ఆశ్చర్యజనకమై ఉపన్యాసాన్ని ఇవ్వగలం కానీ ప్రత్యక్ష కార్యం అలాగే వాస్తవిక ఆధ్యాత్మిక జీవితాన్ని గడిపే మాట వచ్చినప్పుడు మనల్ని అయోగ్యులుగా తెలుసుకుంటాము. ఆధ్యాత్మిక జాగృతి కొరకు బ్రహ్మ నిష్ఠ సద్గురువు నుండి ప్రేరక శక్తిని ప్రాప్తించుకోవాలి.

> అడగడంలో కాకుండా కేవలం ఇవ్వడంలోనే ఉత్సాహాన్ని కలిగి ఉండేవారు మోక్ష మార్గంలోని సాత్త్విక పథికులు. – పూజ్య బాపూజీ

→ (గుర్తుంచుకోండి :- గుజరాత్, మహారాష్ట్రలో ఈ యోగం కేవలం జులై 13న మాత్రమే ఉంది.)

→ బాలుడు : "అమ్మా ! ఏముంది, నీ ఉపాయాన్నే పాటించాను 'ఎలాంటి స్వార్థం లేకుండా పనిచెయ్యడం.' దానితో రాజుతో కలిసిపోయాను."

తల్లి : "నాయనా ! నిస్వార్థంగా పని చెయ్యడం వల్ల నువ్వు రాజుతో కలిసిపోయావు అయితే రాజులను కూడా క్షణకాలంలో లేపి కూర్చోబెట్టేటటువంటి రాజులకే రాజు పరబ్రహ్మ-పరమాత్మ అతడితో కూడా ఈ నిష్కామసేవ కలుపుతుంది."

అంటే నిజమైన సుఖం ఎక్కడ ఉంది అనేదాని చిరునామా తెలియదు అలాగే సాధన సరియైనది కాకపోవడం వల్లనే వ్యక్తి దు:ఖితుడై ఉంటాడు. లేదంటే ఏ వ్యక్తి ఎక్కడ ఉన్నాడో అక్కడ ఉత్సాహంతో తన కర్తవ్య కర్మను ఆచరించి దానికి ప్రతిఫలాన్ని ఆశించకుండా, బ్రతకడానికి ఏది లభిస్తే అది మంచిది, యశస్సు, పెద్దరికం, ప్రశంసలు కోరుకోకుండా సేవ చేస్తూ వెళితే అతడి అంత:కరణం స్వచ్ఛమౌతుంది. రాజులతో కూర్చోవడం గొప్ప విషయమేమీ కాదు అయితే ఆ రాజులపై చల్లని దృష్టిని సారిస్తే వారు కూడా ధన్యులయ్యేటటువంటి సామర్థ్యాన్ని ప్రదానం చేసే పరమాత్మతో కూర్చునే, ఏకాకారాన్ని అనుభవం చేసుకునే అధికారం మానవమాత్రునికే ఉంది. ❐

# మన మేలు దేనిలో ఉంది ?

– పూజ్య బాపూజీ

ఒక శిష్యుడు గురువు ద్వారం వద్దకు వచ్చాడు. గురూజీ అన్నారు : "సేవ చెయ్యి, ధ్యానం, జపం, అనుష్ఠానం చెయ్యి." శిష్యుడు చంచలత్వం కలవాడు, కొన్ని రోజులు గడిచాయి, గురువు ఆజ్ఞను పాటించాడు కానీ అతడి మనస్సు కోతి వలె పరుగులు పెడుతూ ఉండేది.

ఒక రోజున అతడు గురూజీతో అనసాగాడు : "గురూజీ ! ఆజ్ఞ ఇవ్వండి నేను తీర్థయాత్రలు చెయ్యడానికి వెళతాను."

గురూజీ అన్నారు : "మూర్ఖుడా !

**తీరథ్ నహాయే ఏక్ ఫల్, సంత్ మిలే ఫల్ చార్ ।**
**సద్‌గురు మిలే అనంత్ ఫల్, కహత్ కబీర్ విచార్ ॥**

సద్గురువు యొక్క హాజరీలో అనంత ఫలం లభిస్తూ ఉన్నప్పుడు ఎందుకు తిరగాలనుకుంటున్నావు ! గురువు సాన్నిధ్యంలో ఉండు."



అప్పుడు మౌనంగా ఉండిపోయాడు కానీ అతడు ఎగురుతూ గంతులేసే కోతి, కొన్ని రోజుల తరువాత అతడు తన సామాన్లను మూటగట్టాడు. అన్నాడు : "గురూజీ ! నాకు ఆజ్ఞ ఇవ్వండి, ఇక్కడ మనస్సు నిమగ్నం కావడం లేదు."

"అరే ! మనస్సు నిమగ్నమైనా కాకపోయినా, నువ్వు ఇక్కడే ఉండు. అలా జరుగుతూ ఉంటుంది, మనస్సు నిమగ్నమైనా ఆఫీసులో జీతం దొరుకుతుంది, నిమగ్నం కాకపోయినా కూడా దొరుకుతుంది."

"లేదు గురూజీ ! ఎప్పటిదాకా కూర్చుంటాను ? ఇన్ని రోజులు కూర్చునే ఉన్నాను కదా !"

"గురువు ఆజ్ఞను పాటించు."

"ఇన్ని రోజులు ఆజ్ఞను పాటించాను, ఇప్పుడు ఎంత ఆజ్ఞను పాటించాలి ?"

"అయితే నువ్వు కోతివలె తిరగడానికి వెళ్ళు మూర్ఖుడా !"

అతడు వెళ్ళిపోయాడు. కొంత కాలం తరువాత ఒక రోజున గురు మహారాజ్ ఆశ్రమానికి వెలుపల గల ప్రాంగణంలోకి వెళ్ళినప్పుడు చెట్టుపై నుండి కోతి పిల్ల క్రిందికి వచ్చి మహారాజ్‌గారి చరణాలకు అంటుకుపోయింది.

గురు మహారాజ్ అన్నాడు : "మంచిది ! చివరికి కోతిగా మారి కూడా ఇక్కడికే వచ్చావు కదా !"

మెడకు పట్టీ కట్టారు. ఆశ్రమవాసులకు చెప్పడం జరిగింది : "ఆ వెళ్ళిపోయిన సాధకుడే ఇతడు. అకాల మరణం సంభవించింది, ఇప్పుడు కోతి శరీరంలో వచ్చాడు, క్షమాపణ కోరుతున్నాడు. లేదంటే ఇంతటి కోమలమైన పిల్లవాడు వచ్చి చరణాలలో తలను ఉంచడం అనేది సాధ్యమే కాదు. అందుకే నేను ధ్యానం చేసి చూడగా తెలిసినదేమిటంటే ఎవరినైతే నేను "వెళ్ళు, వెళ్ళి కోతిలా తిరుగాడు' అని అన్నానో అతడే కోతిగా మారి వచ్చాడు. ఏదో కారణంగా అతడికి మృత్యువు సంభవించింది. ఇప్పుడు తన తప్పుకు క్షమాపణ కోరుతూ ఉన్నాడు."

తరువాత అన్నారు "భోజనం, ప్రసాదం ఉంటే ఇతడు సమీపానికి వచ్చినప్పుడు వేస్తూ ఉండండి, తింటూ ఉంటాడు."

దానికి అవసరమైనప్పుడు వచ్చి తినేది. సాయంత్రం హారతి సమయంలో మరియు మహారాజ్‌గారు సత్సంగం చేసేటప్పుడు వచ్చి చేతులు జోడించి కూర్చునేది. ఆ కోతిపిల్ల చంచలమైన కోతులకు వేరుగా ఉండేది. రోజులు గడిచాయి, వారాలు గడిచాయి. ఒక రోజున గురూజీ అడిగారు : "నిన్నటి నుండి రావడంలేదు అది. ఎక్కడికి వెళ్ళిందో చూడండి."

వైష్ణవ అనే పేరు పెట్టడం జరిగింది దానికి.

శిష్యులన్నారు : "దగ్గరలోనే చెట్టుపైన ఉండేది."

అక్కడా ఇక్కడా వెదికారు, చెట్టుపైన కనిపించ లేదు, దగ్గరలోని కప్పుపైన మరణించి ఉంది.

అన్నారు : "పదండి, దానికి సద్గతి లభించింది."

పల్లకీని అలంకరించారు. వైష్ణవ సాధువుకు నిర్వహించినట్లుగా పాటలు పాడుతూ, శంఖాన్ని పూరిస్తూ యాత్రను నిర్వహించి నర్మదా నదిలో దాని శరీరాన్ని అర్పించడం జరిగింది. తరువాత అన్న సంతర్పణ జరిగింది.

అంటే ఈ జీవుడు ఏ ఏ పొరపాట్లతో ఏ ఏ జన్మలలోకి వెళతాడో తెలియదు అలాగే సత్సంగం యొక్క వివేకంతో ఎన్నో జన్మలను దాటుకుని పరమాత్మ దాకా కూడా చేరుకోగలుగుతాడు. అంటే పతనం నుండి కాపాడేది, వివేకాన్ని ఇచ్చేది 'సత్సంగం', వేరొక ఉపాయం ఏదీ లేదు – సత్పురుషుని ఆజ్ఞ మరియు సత్సంగమే ఆశ్రయం.

> మహాపురుషుల ఆజ్ఞలో ఉండడం వల్ల మనకు ఎంతగా మేలు జరుగుతుందో అంతగా మనకు మనం చేసుకోలేము.

**అగ్యా సమ న సుసాహిబ్ సేవా ।**

మహాపురుషుల ఆజ్ఞలో ఉండడం వల్ల మనకు ఎంతగా మేలు జరుగుతుందో అంతగా మనకు మనం చేసుకోలేము. మనకు తెలియదు అలాగే చేసే సామర్థ్యం కూడా లేదు. ఒకవేళ మీకు తెలిసి, చేసుకోగలిగితే ఇప్పుడు దు:ఖితులుగా ఎందుకు ఉంటారు ? ఇప్పుడు అనారోగ్యంతో ఎందుకు ఉంటారు ? ఇప్పుడు మరణించడం మరియు జన్మించడం ఎందుకు జరుగుతుంది ? ఏదో ఒక లోపం ఉంది కదా మనలో, అందుకే జీవుడు శరీరంలో ఉన్నాడు ! ఆత్మసాక్షాత్కారం జరగలేదు అంటే లోపం ఉంది కదా ! **అంటే లోపం తొలగిపోతుంది పూర్ణ పురుషుడైన పరమాత్మ యొక్క జపంతో, పూర్ణ పురుషుడైన పరమాత్మ యొక్క జ్ఞానంతో అలాగే పూర్ణ పురుషుడైన పరమాత్మ యొక్క అనుభవంతో సంపన్నమైన సత్పురుషుల కృపతో.**

**ధీరజ్ సబ్‌కా మిత్ర్ హై, కరీ కమాయి మత్ ఖో ।**

---

(17వ పేజీలోని 'శిష్యులందరూ రక్షణ... శేష భాగం)

ద్వార్ ఆశ్రమానికి వెళ్ళాను. ఆరవ రోజున నాకు గురూజీ సందేశం లభించింది '6 నెలల దాకా మౌనంగా ఉండు.' గురుదేవుల ప్రతి మాట, ప్రతి ఆజ్ఞ వెనుక ఏదో ఒక నిగూఢమైన రహస్యం దాగి ఉంటుంది. ఒక్కసారిగా గురూజీ మౌనంగా ఉండమని ఎందుకు చెప్పారో నాకు అర్థం కాలేదు. 'నా వలన ఏదైనా పొరపాటు జరిగిందా ?' తరువాత ఆలోచించాను, 'ఏది ఏమైనా, దీనిలో నా మేలే ఉంటుంది.' ఇక నేను మౌనంగా ఉండిపోయాను.

6 నెలల మౌనంతో నా గొంతులోని అన్ని సమస్యలు తొలగిపోయాయి. నేను గురుదేవులకు సమస్యల గురించి చెప్పనేలేదు. అంతర్యామి సద్గురుదేవుల నుండి ఏది దాచబడుతుంది !

6 నెలల తరువాత నేను పూజ్య బాపూజీగారి శ్రీచరణాల వద్ద ప్రార్థించాను : "గురుదేవా ! ఆజ్ఞ ఇవ్వండి."

పూజ్యశ్రీ అన్నారు : "ఇప్పుడు నియమంగా 4 గంటలు మౌనంగా ఉండాలి."

అప్పటి నుండి ప్రతి రోజూ 4 గంటలు మౌనంగా ఉండసాగాను. కొన్ని రోజులలోనే నాకు గురువు ఆజ్ఞను పాటించడం వలన అనేక లాభాలు అనుభవంలోకి రాసాగాయి. ఆధ్యాత్మిక అభ్యుదయం పెరగసాగింది. ప్రవచనాలు చెయ్యడంలో మొదట, తరువాత ఎంతో వ్యత్యాసం కనిపించసాగింది.

కోట్లాదిమందిని దుర్గమ పరమార్థ పథంలో ఆడుతూ–పాడుతూ తీసుకు వెళ్ళడం అనేది ఆశ్చర్యానికే ఆశ్చర్యం కలిగించేటటువంటి మాట అలాగే రెండవ ప్రక్క వ్యవహారిక జీవితంవైపు చూసినట్లయితే వ్యవహారంలో దక్షత మరియు జాగరూకత యొక్క శిక్షణ సాధకులకు గురుదేవుల ప్రతి ఒక్క వ్యవహారంతో ప్రయోగపూర్వకంగా నేర్చుకోవడానికి లభిస్తుంది. అలాంటివారు మన ప్రియతమ సద్గురుదేవులు ! ❐

## జోధ్‌పూర్ రాఖీలు పంపకండి

– పూజ్య బాపూజీ

భగవంతుడు మరియు సంత్ భావానికి ఆకలిగొని ఉంటారు కాబట్టి మనస్సులోనే రాఖీని అర్పించి మనస్సుతో కట్టండి, పుణ్యమయమగు భావనను తీసుకురండి. ఇక్కడ అన్ని రాఖీలు నా దాకా చేరవు. రాఖీలు పంపనట్లయితే ఆజ్ఞను పాటించిన పుణ్యం కలుగుతుంది అలాగే పంపినట్లయితే ఆజ్ఞను ఉల్లంఘించి పంపారు కాబట్టి అవహేళన చేసిన దానికి కూడా దోషం అంటుకుంటుంది.

## తిథులు మరియు యోగాల లాభాన్ని తప్పక పొందండి

**జూన్ 21 :** దక్షిణాయనం ఆరంభం (పుణ్యకాలం : సూర్యోదయం నుండి సూర్యాస్తమయం దాకా) (ధ్యానం, జపం మరియు పుణ్యకర్మలకు కోట్లాది రెట్లు అధిక మరియు అక్షయ ఫలదాయకం)

**జూన్ 24 :** యోగినీ ఏకాదశి (మహాపాపాలను శాంతింపజేసే గొప్ప పుణ్యాన్నిచ్చే అలాగే 88,000 బ్రాహ్మణులకు భోజనం చేయించిన ఫలితాన్నిచ్చే వ్రతం)

**జూన్ 30 :** గురుపుష్యామృత యోగం రాత్రి 1:07 (జులై 1, 1:07 AM ) నుండి జులై 1 సూర్యోదయం దాకా

**జులై 10 :** దేవశయనీ ఏకాదశి (గొప్ప పుణ్యం, స్వర్గం మరియు మోక్ష ప్రదాత అలాగే పాపనాశక వ్రతం), చతుర్మాస వ్రతారంభం (చతుర్మాసంలో భగవాన్ విష్ణువు ఎదుట నిలబడి 'పురుష సూక్తం' యొక్క పారాయణం చెయ్యడం వల్ల బుద్ధిశక్తి పెరుగుతుంది.)

**జులై 13 :** గురుపౌర్ణమి, 'ఋషి ప్రసాద్' జయంతి, (గురుపౌర్ణమి నాడు గురుద్వారం వద్దకు వెళ్ళి గురువు యొక్క దర్శనం, సత్సంగ-శ్రవణం మరియు మానస-పూజ చెయ్యడం వల్ల సంవత్సరంలోని అన్ని వ్రత-పర్వాల పుణ్యఫలం ఫలిస్తుంది.)

## ఆరోగ్యానికి మరియు భక్తికి అత్యంత లాభకారి వ్రతం - పూజ్య బాపూజీ

శ్రీకృష్ణుడు అంటాడు : "ధర్మరాజా ! దేవశయని ఏకాదశి వ్రతాన్ని చెయ్యడం వల్ల సనాతన దేవతల (బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల) పూజా ఫలితం లభి-స్తుంది, ముల్లోకాలలోని పవిత్ర తీర్థాల సేవనం చేసిన ఫలితం కలుగుతుంది."

### దేవశయని ఏకాదశి : జులై 10

ఇప్పుడైతే వైజ్ఞానికులు కూడా అంగీకరిస్తున్నారు, హిందువులు భగవంతుని భక్తితోపాటు ఆరోగ్యానికి చెందిన ఎన్నో ఆవిష్కరణలు చేశారు. ఇప్పుడు వైజ్ఞానికులు చెప్పేదేమిటంటే వారంలో ఒక రోజు ఉపవాసం ఉండాలి. వారు కేన్సర్ రోగులకు కూడా ఉపవాసంతో లాభం కలుగుతుందనే మాట చెబుతున్నారు అయితే మన ఋషులు కేవలం కేన్సర్ రోగుల కొరకు ఉపవాస లాభాన్ని చెప్పారా ? లేదు, ఋషులు అందరి మేలు కొరకు లక్షలాది సం॥కు పూర్వమే ఉపవాస మహిమను తెలుసుకున్నారు, చెప్పారు. ఇదైతే ఆరోగ్యానికి చెందిన మాట అయితే భక్తి యొక్క దృష్టితో కూడా ఏకాదశి వ్రతానికి గొప్ప భారీ మహాత్మ్యం ఉంది.

శ్రీకృష్ణుడు అంటాడు : "ధర్మరాజా ! చతుర్మాసంలో శుక్లపక్షం మరియు కృష్ణ పక్షం యొక్క అన్ని ఏకాదశులను గృహస్థులందరూ తప్పకుండా చెయ్యాలి. గృహస్థులు మిగిలిన నెలలలోని ఏకాదశులలో శుక్ల పక్షానికి చెందిన వాటిని చెయ్యాలి, కృష్ణ పక్షానికి చెందిన ఏకాదశులను ఎప్పుడో ఒకప్పుడు చేసినా నడుస్తుంది."

ఈ రోజులలో సూర్యుని కిరణాలు భూమిపైన తక్కువగా పడతాయి, జఠరాగ్ని కొద్దిగా మందగి-స్తుంది. ఏకాదశినాడు ఉపవాసం చెయ్యడం వల్ల జఠరపైన అనవసరమైన భారం తక్కువగా పడుతుంది, మీ జీర్ణక్రియ చక్కగా పనిచేస్తుంది. ఈ రోజులలో భోజనం, ధ్యానం, జపం, స్మరించడం, మౌనంగా ఉండడం అధిక హితకరం. ❒

## ... దీనితో 80 రకాల వాయు సంబంధ వ్యాధులు కుదుటపడతాయి

- పూజ్య బాపూజీ

వాతానికి సంబంధించి 80 రకాల సమస్యలు ఏర్పడతాయి, వీటిని సరి చెయ్యడంలో ఎన్నో ఉపాయాలు కూడా విఫలమౌతాయి. ఒక గొప్ప ఉపాయం లభించింది, అది విఫలం కాలేదు. నేను చేసి చూశాను -

100 గ్రాముల ధనియాల చూర్ణం, 100 గ్రాముల హరడ్ చూర్ణం* అలాగే 50 గ్రాముల పటిక బెల్లం యొక్క చూర్ణాన్ని కలిపి పెట్టుకోండి. 5-6 గ్రాముల మిశ్రమాన్ని ఉదయం-సాయంత్రం పరగడుపున గోరువెచ్చని నీటితో తీసుకుంటే 80 రకాల వాత-సంబంధ వ్యాధులు కుదుటపడతాయి.

* ఇది సంత్ శ్రీ ఆశారామ్‌జీ ఆశ్రమాలలోని సత్‌సాహిత్య కేంద్రాల నుండి మరియు సమితుల నుండి లభించవచ్చు.





## గీర్ ఆవుల యొక్క స్వర్ణక్షారంతో కూడిన చిలికిన శుద్ధ దేశవాళి నెయ్యి

వర్తమానంలో దేశవాళి ఆవు యొక్క విశ్వసనీయమైన శుద్ధమైన నెయ్యిని పొందడం కఠినమైపోయింది. దానిలో కూడా శుద్ధ జల-వాయువు మరియు సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండించిన ఉత్తమ-ద్రవ్యాల సేవనం చేసేటటువంటి అలాగే కాలుష్యరహితమైన ప్రాకృతిక వాతావరణంలో ఉండేటటువంటి దేశవాళి ఆవుల యొక్క నెయ్యిని పొందడమనేది ఎంతో దుర్లభం అయితే పూజ్య సంత్ శ్రీ ఆశారామ్‌జీ బాపూజీగారి లోకహితకరమగు వివిధ సేవలలో ఒకటైన గో-పాలన మరియు సంవర్ధన కారణంగా ఈ భూమిపైన దుర్లభమగు అమృతం సమాజానికి అందించబడుతూ ఉంది.

పూజ్య బాపూజీగారి చరణధూళితో పావనమైన శ్యోపూర్ ఆశ్రమ భూమిపైన ఉండేటటువంటి ఉత్తమ గీర్ జాతికి చెందిన ఈ ఆవులు ఆశ్రమం యొక్క సేంద్రీయ పద్ధతిలో భక్తుల ద్వారా ఆవు ఎరువుతో పండించబడిన దాణాతో పుష్టివంతమౌతాయి. ఆశ్రమ పావన వాతావరణంలో ఉండేటటువంటి ఈ పవిత్ర గోమాతల నుండి లభించిన పాలతో సాంప్రదాయ రీతిలో తయారు చెయ్యబడిన చిలికిన నెయ్యి కేవలం శారీరక ఆరోగ్యమే కాకుండా మానసిక, బౌద్ధిక మరియు ఆధ్యాత్మిక ఉన్నతికారకం కూడా. ఈ నెయ్యి యొక్క సాత్త్వికత, మేలిరకం మరియు లాభాలను పూర్తిగా వర్ణించలేము.

**దేశవాళి ఆవు నెయ్యి సేవనం యొక్క లాభాలు:**

(1) గుండె ఆరోగ్యంగా మరియు శక్తివంతంగా ఉంటుంది. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. హృదయంలోని రక్తనాళాల యొక్క ధమని ప్రతిచయ(atherosclerosis) నుండి కాపాడుతుంది. కాబట్టి గుండెజబ్బుల నుండి రక్షణ కొరకు అలాగే గుండె జబ్బుల వారి కొరకు ఈ నెయ్యి అత్యంత లాభదాయకం.

(2) దీనితో ఓజస్సు యొక్క వృద్ధి మరియు దీర్ఘాయుష్షు యొక్క ప్రాప్తి జరుగుతుంది.

(3) మస్తిష్కంలోని కోశికలు (neurons) పుష్టివంతమౌతాయి, దీనితో బుద్ధి మరియు ఇంద్రియాల కార్యసామర్థ్యం వికసిస్తుంది. బుద్ధి, ధారణాశక్తి మరియు స్మృతి యొక్క వృద్ధి జరుగుతుంది.

(4) మనస్సు యొక్క సత్త్వ గుణం వికసించి చింత, ఒత్తిడి, విసుగుదల, క్రోధం మొదలైనవి తొలగిపోవడంలో తోడ్పాటు లభిస్తుంది. మనస్సు యొక్క ఏకాగ్రత పెరుగుతుంది. సాధనలో ఉన్నతి జరుగుతుంది.

(5) నేత్రజ్యోతి పెరుగుతుంది. కళ్ళజోడు, కంటిశుక్లాలు(cataract), గ్లాకోమా (glau-coma) మరియు కంటి యొక్క ఇతర సమస్యల నుండి రక్షణ కలుగుతుంది.

(6) ఎముకలు, నాడులు శక్తివంతమౌతాయి. కీళ్ళమండలాలు(joints) పటిష్ఠంగా తయారౌతాయి.

(7) కేన్సర్‌తో పోరాడేందుకు మరియు దాని నిర్మూలనకు ఆశ్చర్యకరమైన సామర్థ్యం లభిస్తుంది.

(8) రోగనిరోధక శక్తి (immunity power) పెరిగి ప్రమాదకరమైన వైరస్ అంటువ్యాధుల (viral infections)ను ఎదుర్కొనే శక్తి లభిస్తుంది.

(9) జఠరాగ్ని తీక్షణమౌతుంది, జీర్ణ వ్యవస్థ పటిష్ఠమౌతుంది. ఊబకాయం ఏర్పడదు, బరువు నియంత్రణలో ఉంటుంది. వీర్యం పుష్టివంతమౌతుంది. యౌవనం దీర్ఘకాలం దాకా నెలకొని ఉంటుంది.

(10) ముఖం యొక్క సౌమ్యత, తేజస్సు మరియు సౌందర్యం పెరుగుతాయి. గళం ఉత్తమంగా మారుతుంది మరియు రంగు నిగారిస్తుంది. వెంట్రుకలు దట్టంగా, మృదువుగా మరియు పొడవుగా తయారౌతాయి.

(11) గర్భవతి మాత సేవించిన మీదట గర్భస్థ శిశువు బలవంతుడిగా, పుష్టిగా మరియు బుద్ధిమంతుడిగా మారతాడు.

ఇవే కాకుండా అనేక లాభాలు ప్రాప్తిస్తాయి.

**(ఈ నెయ్యి సంత్ శ్రీ ఆశారామ్‌జీ ఆశ్రమాలలోని సాహిత్య సేవా కేంద్రాల నుండి మరియు సమితుల నుండి లభించవచ్చు.)**

(సంకలనకర్త : శ్రీతేశ్ పాటిల్)

# ఆయుర్వేద సాహిత్యం యొక్క సురక్ష మరియు వికాసం

('ఆయుర్వేదం యొక్క అద్భుతమైన ప్రాగట్యం మరియు అలోపతి యొక్క ఆరంభం' గత సంచిక తరువాయి భాగం)

గత సంచికలో మనం ఆయుర్వేదం యొక్క అలౌకికమైన ప్రాగట్యం గురించి తెలుసుకున్నాము ఏ విధంగా బ్రహ్మదేవుడు సమాధిస్థుడై ఆయుర్వేదాన్ని స్మరించాడు అలాగే ఆ దివ్య జ్ఞానం పృథ్విపైన ఎలా అవతరించింది. ఆయుర్వేద శాస్త్రాల ప్రచార-ప్రసారాన్ని మనం నాలుగు భాగాలుగా విభజించవచ్చు.



**(1) వైదిక కాలం :** ఈ కాలంలో ఆయుర్వేదం యొక్క స్థితి కావలసినంత సమున్నతంగా ఉండేది. సామాన్యులు మనస్సులో ఈ ధారణను కలిగి ఉండేవారు అదేమిటంటే మన వేదాలు కేవలం మోక్షం లేదా పరమార్థానికి చెందిన జ్ఞానాన్ని ప్రదానం చెయ్యడమే కాకుండా వాస్తవంగా మన వేదాలు కనిపించే జీవితం మరియు అదృశ్య జీవితానికి చెందిన అన్ని రంగాల యొక్క జ్ఞానాన్ని తమలో నిక్షిప్తం చేసుకుని ఉన్నాయి. సమస్త జ్ఞానం[1] మరియు విజ్ఞానం[2] యొక్క నిక్షిప్తాన్ని వేదాలలో బీజరూపంగా చెయ్యడం జరిగింది, ఎంతదాకా అంటే వ్యాధులకు కారణం, లక్షణాలు మరియు ఔషధుల జ్ఞానం కూడా వేదాలలో సంక్షిప్తమై ఉంది. ఆ సమయంలో సామాన్యులకు కూడా ఆయుర్వేదానికి చెందిన సైద్ధాంతిక జ్ఞానం ఉండేది, దీనితో వారు దేవతలతో సమానంగా ఓజస్విగా, ప్రభావశాలురుగా, చక్కని వర్ణంగలవారుగా, వరాలను-శాపాలను ఇవ్వడంలో సమర్థులుగా, సత్యసంకల్పురుగా, ప్రసన్న మనస్కులుగా, ఆరోగ్యవంతులుగా మరియు దీర్ఘాయుష్కులుగా ఉండేవారు. వారి శరీర-రచనకు సంబంధించిన జ్ఞానం ఉన్నతంగా ఉండేది. సంపూర్ణ అవయవాల విభాగం మరియు వాటి పేర్లు వేదాలలో లభిస్తాయి. వైదిక కాలంలో శల్య-తంత్రం ద్వారా కృత్రిమ అవయవాల నిర్మాణం మరియు వాటిని పాదుకొల్పడం (transplantation) కూడా జరిగేది. దీనికి సంబంధించి ఎన్నో ఉదాహరణలు ఆయుర్వేదానికి చెందిన వైభవశాలి చరిత్రలో కనిపిస్తాయి. ఋజ్రాశ్వుడి కళ్ళు అతడి తండ్రి శాపం వల్ల నశించిపోయాయి. అశ్వినీ కుమారులు శల్యచికిత్స (operation) ద్వారా అతడిని బాగు చేశారు. రాజా ఖేలుని భార్యయగు విశ్పల యొక్క తొడ యుద్ధంలో తెగిపోయింది, దీనిని అశ్వినీకుమారులు ఇనుముతో కూడిన ఒక తొడను అతికించి నడవడానికి యోగ్యురాలిగా చేశారు.

వేదాలలో జ్వరం, చర్మ వ్యాధులు, కామెర్లు మొదలగు వ్యాధుల ఉపశమనం కోసం ఔషధుల యొక్క వర్ణన లభిస్తుంది. భూతాలు మరియు విషం యొక్క శమనానికి సంబంధించి వర్ణన వేదాలలో లభిస్తుంది. ఆయుర్వేదం కేవలం రోగాలను నశింపజేయడం వరకే పరిమితం కాదు. ఇది శరీరాన్ని ఆరోగ్యంగా, దీర్ఘాయువుగా, యౌవనంగా, బలం-ఓజస్సు-తేజస్సు-వీర్యంతో సుసంపన్నంగా మార్చే జ్ఞానాన్ని కూడా ప్రదానం చేస్తూ మన జీవితం యొక్క సంపూర్ణ కల్యాణంలో అత్యంత సహకారిగా ఉంటుంది. శరీరానికి చెందిన ధాతువులను పుష్టివంతం చేసి ఓజస్సు మరియు రోగనిరోధక సామర్థ్యాన్ని పెంచుతూ యువదశను నిలిపి ఉంచే లేదా పున: యువదశను ప్రదానం చేసే రసాయన ప్రయోగాలు ఆయుర్వేదం యొక్క అమూల్యమైన కానుకలు. ఈ రసాయన చికిత్స అత్యంత ప్రాచీన కాలం నుండి భారత్‌లో ఉంది. దీని ఉదాహరణలు – అశ్వినీకుమారులు రసాయన ప్రయోగం ద్వారా చ్యవన ఋషి అలాగే కలి-

1. శాస్త్రీయ జ్ఞానం, సైద్ధాంతిక జ్ఞానం లేక theoretical knowledge
2. ప్రయోగాత్మక జ్ఞానం లేక అనుభవ పూర్వక జ్ఞానం practical knowledge



17753929



అనే పేరుగల ఋషి మరియు ఘోష అనే పేరుగల ఋషి యొక్క భార్య జరాముక్తులు అయ్యారు (దీర్ఘకాలం దాకా యువదశను కలిగి ఉన్నారు). చ్యవన ఋషి ద్వారా సేవనం చెయ్యబడిన ఆ రసాయన ఔషధి 'చ్యవనప్రాశ్' అనే పేరుతో నేడు మొత్తం విశ్వంలో సుప్రసిద్ధి. పశుచికిత్సాలయాల, చికిత్సాలయాల వర్ణనను చూడడం వల్ల తెలిసేదేమిటంటే ఆ సమయంలో ఆయుర్వేదం పూర్తిగా వికసించి ఉందని.

ఈ విధంగా వేదాలలో కాయచికిత్స, శల్య చికిత్స, శాలాక్య చికిత్స (గొంతు పైభాగంలోని అవయవాలు – కళ్ళు, చెవులు, ముక్కు మొ॥ వాటి చికిత్స), కౌమారభృత్య తంత్రం (బాల చికిత్స), భూత విద్య (మంత్రం, హోమం, పారాయణం, హవనాదులు), అగద తంత్రం (విష చికిత్స), రసాయన తంత్రం మరియు వాజీకరణ తంత్రం (శుక్ర ధాతువర్ధక చికిత్స) – ఆయుర్వేదానికి చెందిన ఈ 8 భాగాల వర్ణన లభిస్తుంది.

**(2) సంహిత కాలం :** ఈ కాలం యొక్క ఆరంభం నేటికి సుమారు 5 వేల సం॥లకు పూర్వం జరిగింది. యుద్ధం తరువాత ఈ పరిధిలో ఆర్థిక, సామాజిక, రాజనైతిక, వైజ్ఞానిక – విభిన్న కారణాలతో ఎంతో ధ్వంసమైపోయింది. కర్మఠులు మరియు యోగ్యులైన వ్యక్తుల అభావం ఏర్పడింది. అయితే ప్రాణిమాత్రుల పట్ల ఆత్మభావాన్ని కలిగి సర్వ భూత-ప్రాణుల హితంలో నిమగ్నమై ఉండే మన ఋషులు-మునులు, నిష్కామ కర్మయోగులైన మహాపురుషులకు పరిస్థితుల ఎదుట తలవంచడం చేతకానే కాదు. ఇంకేముంది, ఏ విధంగా మన మహర్షి వేదవ్యాసుడు వైదిక మంత్రాలను వర్గీకరణ చేసి ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అథర్వణ వేద సంహితలను తయారుచేశారో అదే విధంగా పునర్వసు ఆత్రేయుడు మొ॥ వారు కలం చేతబట్టి సంహితల రచన చేసి ఆయుర్వేదం యొక్క ఈ దివ్య జ్ఞానగంగను నిరంతరం ప్రవహించేలా చేశారు. ఈ సంహితలు ఆయుర్వేదానికి చెందిన ఎనిమిది అవయవాలపైన తయారయ్యాయి అయితే కాలగమనంలో అవి లుప్తం కాసాగాయి. అవి ఎంతగా శిథిలమైపోయాయంటే వాటిని చదవడంలో ఇబ్బందుల కలగసాగాయి అప్పుడు వాటిని ముద్రించడం జరిగింది. అప్పటి ఋషులైన చరకుడు, సుశ్రుతుడు, భేలుడు, కశ్యపుడు మొ॥ వారు సంహితలకు చెందిన అంశాలను జోడించి పూర్తి చేశారు అయితే దురదృష్టంకొద్దీ కొన్ని సంహితలు లుప్తమైపోయాయి. ఆయుర్వేద రంగంలో ఉన్నత శ్రేణికి చెందిన పండితుల కొరత ఏర్పడడంతో లోకహిత భావంతో నిండిన మన మహాపురుషులు లభించిన అంశాలపైన టీకాలను వ్రాయడం ఆరంభించారు. ఈ టీకాలను అర్థం చేసుకునే ప్రతిభ కూడా సమాజంలో లేకపోవడంతో వాటిపైన ఉపటీకాల రచన చేశారు. ఉదా – చరక సంహితకు మూల గ్రంథమైన అగ్నివేశ తంత్రం యొక్క రచనను అగ్నివేశుడు చేశాడు, దీని ముద్రణ ఆచార్య చరకుడు మరియు దృఢబలుని ద్వారా జరిగింది. ఆ తరువాత వేరు వేరు ఆచార్యులు దానిపైన టీకాలు-ఉపటీకాలు వ్రాశారు. ఈ విధంగా ఋషులు-మునులు మరియు పండితుల గొప్ప ప్రయాసలతో అమూల్యమైన ఆయుర్వేద సాహిత్యాన్ని పుష్కలంగా చేసే కార్యం నిరంతం కొనసాగింది అలాగే ఈ జ్ఞాన-సరితలో అడ్డంకులు ఏర్పడలేదు. (సశేషం) ❐

సుఖ-శాంతిమయ వాతావరణంలో జీవితాన్ని జీవించే లక్ష్యాన్ని పూర్తి చేసుకునే చక్కని అవకాశం !

హరిద్వార్ మరియు డెహ్రాడూన్ నుండి కేవలం 70 కి.మీ.

సహారన్‌పూర్ (ఉ.ప్ర.) ఆశ్రమ పవిత్ర వాతావరణంలో

## సౌకర్యాలతో కూడిన నివాస భవనం 'భక్తవాత్సల్య'

అంతస్థులతో కూడిన ఈ భవనం పవిత్ర, శాంతి మరియు ఆధ్యాత్మిక వాతావరణంతోపాటు ఆధునిక సౌకర్యాలు, ఉదా - పార్కింగ్, కమ్యూనిటీ హాల్, కష్టమర్ల కేంద్రం, జిమ్, ఇంటర్‌కమ్, సి.సి.టి.వి. (Surveillance), లిఫ్ట్, సోలార్ ఇన్వర్టర్ మరియు 24 గంటలు నీళ్ళు, కరెంటు, సెక్యూరిటీ మొ॥ వాటితో కూడి ఉంటుంది. వీటిల్లో పూర్తిగా అలంకరించబడిన 1 BHK, 2 BHK మరియు 3 BHK ఫ్లాట్స్ ఉన్నాయి.

చరవాణి : 9358697906, 8077388910, 9368816952

## వర్ష ఋతువులో ఆరోగ్యాన్ని ఎలా రక్షించుకోవాలి - పూజ్య బాపూజీ

వర్ష ఋతువులో వర్షంలో స్నానం చేస్తారు అయితే అది హానిని కలిగిస్తుంది. దీని వల్ల వృద్ధాప్యంలో వాతప్రకోపం మరియు కీళ్ళ నొప్పులతో పాటు కణుతులు, పక్షవాతం (paralysis) మొ॥నవి ఏర్పడే అవకాశం అధికంగా ఉంటుంది. వర్ష ఋతువులో గోరువెచ్చని నీటితో స్నానం చెయ్యాలి.

**వర్ష ఋతువు : జూన్ 21 నుండి ఆగష్టు 22 దాకా**

దీర్ఘజీవిగా మరియు ఆరోగ్యంగా ఉండాలనుకుంటే వర్షాకాలపు రోజులలో సరియైన సమయంలో (ఉదయం 9 నుండి 11 దాకా అలాగే సాయంత్రం 5 నుండి 7 గంటల మధ్య) భోజనం చెయ్యండి మరియు అది పరిమితంగా ఉండాలి అనగా జీర్ణశక్తికి కొంచెం తక్కువగా మరియు తేలికపాటి భోజనం చెయ్యాలి. ఈ ఋతువులో అరుగుదల మందగిస్తుంది, కొంచెం ఎక్కువ తిన్నా తన ప్రతాపాన్ని చూపిస్తుంది.

మీ జఠరాగ్ని 2 పలుచటి రొట్టెలు అరిగించుకునే సామర్థ్యం ఉండగా మీరు 3 తిన్నట్లయితే అది ఆమాన్ని (పచ్చిరసాన్ని) తయారు చేస్తుంది, వాతాన్ని కలిగిస్తుంది, మోకాళ్ళ నొప్పులకు దారితీస్తుంది. మీకు 100 గ్రాములు జీర్ణించుకునే శక్తి ఉంటే మీరు 105 గ్రాములు తిన్నట్లయితే ఆమాన్ని తయారు చేస్తుంది, తరువాత ఆమం వాతంతో కలిసినట్లయితే బాధ కలుగుతుంది, కఫం మరియు పైత్యంతో కలిసినా కూడా బాధను కలిస్తుంది.

ఆమానికి చికిత్స ఉపవాసం. ఉపవాసంతో శరీరంలో తేలికతనం అనిపిస్తుంది (ఉపవాసం మీ ప్రకృతిని బట్టి చెయ్యండి). వృద్ధాప్యం మరియు రోగ నాశక మాటలను అర్థం చేసుకోవాలనుకునేవారు ఋషుల సారమైన మాటలను మీ జీవితంలో పాటించే దృఢ సంకల్పం చేసుకోండి.

మా గురుదేవులు అనేవారు : "జీర్ణశక్తికి మించి ఒక్క ముద్ద ఎక్కువ లేదా విరుద్ధ ఆహారం తిన్నట్లయితే అది ఆమాన్ని కలిగిస్తుంది, తరువాతి రోజు తన ప్రతాపాన్ని చూపిస్తుంది, 10 రోజుల తరువాత ప్రతాపాన్ని చూపిస్తుంది, 10 నెలల తరువాత ప్రతాపాన్ని చూపిస్తుంది, లేదంటే 10 సం॥ల తరువాత కూడా ప్రతాపాన్ని చూపిస్తుంది."

అంటే వర్షాకాలపు రోజులలో భోజనం పరిమితంగా చెయ్యండి అలాగే వర్షాకాలపు నీటిలో స్నానం చెయ్యకండి. ❐

## అమృతఫలమైన మారేడుతో ఆరోగ్య లాభాన్ని పొందండి

వర్తమానంలో అస్త-వ్యస్త జీవనశైలి, భోజనం యొక్క అనియమిత, అనుచిత ఆహారం, అధిక మానసిక ఒత్తిడి మొ॥ వాటి కారణంగా అమ్లపిత్తం (hyperacidity), ఉదరం మరియు ప్రేగుల వ్రణం (peptic & duodenal ulcer), గ్రహణి(IBS) మొ॥ జీర్ణవ్యవస్థకు చెందిన వ్యాధులు పెరిగిపోతూ ఉన్నాయి. ఈ వ్యాధుల నివారణకై ఆయుర్వేదంలో వర్ణించబడిన ఔషధులలో ముఖ్యమైన ఔషధి మారేడు.

**రోగాన్ బిలతి భినత్తి ।** అనగా వ్యాధులను నశింపజేస్తుంది అమృతఫలమైన మారేడు. మారేడు ఆకులు, పండ్లు మరియు మూలం - అన్ని భాగాలు ఔషధ గుణాలతో నిండి ఉంటాయి. మారేడు శారీరక-మానసిక ఆరోగ్యంతోపాటు ఆధ్యాత్మిక లాభాన్ని పొందడానికి కూడా ఉపయోగకరమైన వృక్షం. మారేడు యొక్క పచ్చి పండు యొక్క చూర్ణం జీర్ణశక్తిని పటిష్ఠం చేస్తుంది, మలాన్ని బయటకు తెస్తుంది మరియు వాత-కఫశామకం. ఇది ప్రేగుల కార్యశక్తిని పెంచి మాటి మాటికీ కలిగే విరేచనాలు, జిగట విరేచనాలు, రక్తపు మొలలు, గ్రహణి వ్యాధి (IBS) మరియు ప్రేగుల వ్రణాలను నశింప జెయ్యడంలో తోడ్పడుతుంది.

మారేడు పండులో విటమిన్ ఏ, బి-1. బి-2 మరియు సి అలాగే పొటాషియమ్, క్యాల్షియమ్, ఇనుము మొదలైన పోషక తత్త్వాలు తగినంత పరిమాణంలో ఉంటాయి.

**సేవన విధి :** 2 నుండి 4 గ్రాముల మారేడు చూర్ణం ఉదయం-సాయంత్రం నీటితో తీసుకోవచ్చు.

రక్తవృద్ధి కొరకు మారేడు చూర్ణాన్ని పటిక బెల్లంతో కూడిన పాలల్లో కలిపి తీసుకోండి. →





## ప్రతి ఒక్క సామూహిక కార్యక్రమం సుఖమయ జీవితాన్ని ఆధారస్తంభం కావాలి



మా తల్లిగారి శుభ భావన ఏమిటంటే పూజ్య బాపూజీగారి దివ్య ప్రసాదమైన 'ఋషి ప్రసాద్' ఇంటింటికీ చేరాలి. తల్లిగారు ఆలందీ ఆశ్రమంలో జరిగిన ఋషి ప్రసాద్ సమ్మేళనంలో 100 మందిని సభ్యులుగా చేసే సంకల్పం చేశారు అయితే సంకల్పం పూర్తికావడానికి ముందే వారి శరీరం శాంతించింది. 7-4-22న వారి సంవత్సరీకం (శ్రాద్ధం) యొక్క కార్యక్రమం. మేము ఆలోచించినదేమిటంటే శ్రాద్ధం మొ॥ వాటిల్లో భోజనం మరియు ఇతర ఏర్పాట్లల్లో ఎంతో ఖర్చుపెడతారు అలాగే బంధువులు దూర దూరాల నుండి వస్తారు, శోకాన్ని ప్రకటిస్తారు. అయితే దీనితో వారికి మరియు మృతాత్మకు దు:ఖం, శోకం యొక్క నివృత్తి మరియు సుఖం, శాంతి ప్రాప్తి యొక్క లాభం లభించదు. మేము సత్సంగంలో విని ఉన్నాము 'శోకించడం వల్ల మృతాత్మకు కూడా శోకం కలుగుతుంది అలాగే వారి యొక్క సద్గతిలో ఆటంకం ఏర్పడుతుంది. బంధువులు-చుట్టాల జీవితాలు సుఖంగా, ఆరోగ్యంగా, గౌరవనీయంగా ఉంటే మృతాత్మకు కూడా సుఖం-శాంతి, సంతోషం మరియు ప్రసన్నత కలుగుతుంది.' దీని నుండి ప్రేరణను పొందుతూ మేము కార్యక్రమంలో ఉన్న కుటుంబాలకు ఋషి ప్రసాద్ సభ్యత్వాన్ని కానుకగా ఇవ్వాలని నిశ్చయించుకుని 250 కుటుంబాలకు దీనిని కానుకగా ఇచ్చాము. దీనితో ఒకప్రక్క శ్రాద్ధ కార్యక్రమ ఉద్దేశ్యం అత్యంత సార్థకం కాగా మరొక ప్రక్క తల్లిగారి సంకల్పం కూడా నెరవేరింది, దానితోపాటు పూజ్య గురుదేవుల అమృతమయ ప్రసాదం మిత్రులు మరియు కుటుంబీకుల దాకా చేరుతూ ఉంటుంది, ఈ మాటతో నా హృదయం సంతృప్తి చెందింది.

ఇదే విధంగా సాధకులందరూ తమ కుటుంబంలో జరిగే సామూహిక కార్యక్రమాలు, ఉదా - జన్మ దినోత్సవం, దీక్షాదినోత్సవం, వివాహం, వార్షికోత్సవాలు మొ॥వి మరియు పండుగలు- ఉత్సవాల సందర్భంగా వచ్చినవారికందరికీ ఋషి ప్రసాద్‌కు సభ్యులుగా చేసి లేదా కానుకగా సభ్యత్వాన్నిచ్చి వారి సుఖమయ జీవితానికి ఆధార స్తంభాన్ని ప్రదానం చెయ్యండి.

- అమోల్ చోపడే
ఫినిక్స్ (ఎరిజోనా, అమెరికా),
చరవాణి : +1 6504314043

### బేల్ ఫల్ (మారేడు పండు) శర్బత్*

పండిన మారేడు పండు మరియు ఆరోగ్య ప్రదాయకమగు రసంతో కూడిన ఈ శర్బత్ చల్లదనాన్ని కలిగిస్తుంది, బలవర్ధకం మరియు రుచికరం. ఇది రస-రక్తాది ధాతు వర్ధకం మరియు గుండెకు బలాన్నిచ్చేటటువంటిది. ధాతీ మరియు చేతులు-కాళ్ళల్లోని మంట మరియు నోట్లోని కురుపులలో లాభదాయకం. దీని సేవనం వల్ల మెదడు అలసట తొలగిపోయి స్ఫూర్తి మరియు ప్రసన్నత పెరుగుతుంది. ఇది వేడి శామకం, మలబద్ధకం మరియు అజీర్ణ నివారకం మరియు రక్తశుద్ధికరం. దీని సేవనం అత్యధిక వేడి కారణంగా మాటి మాటికీ నోరు ఎండిపోయే సమ

* ఇవి సంత్ శ్రీ ఆశారామ్‌జీ ఆశ్రమాలలోని సత్ సాహిత్య సేవా కేంద్రాల, సమితుల నుండి పొందవచ్చు.

(27 వ పేజీ లోని 'సనాతన సంస్కృతికి...' శేషభాగం)

మోపబడ్డాయి. వారిపైన మోపబడిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి.

నేడు బాపూజీగారిపైన ఏమిటి, చిన్న-చిన్న సంత్‌లపైన కూడా ఈ రకమైన ఆరోపణలు చెయ్యబడుతున్నాయి. కారణమేమిటంటే హిందూ ధర్మాన్ని నాశనం చెయ్యడానికి ఎంతో పెద్ద కుట్ర నడుస్తూ ఉంది. చట్టాలలో మార్పులు జరగాలి. హిందువులు మేల్కొనాల్సిన అవసరం ఉంది. సంత్‌లు మరియు సనాతనులు ఒక్కటై ప్రభుత్వం దాకా మాటను చేర్చాల్సి ఉంది, లేదంటే ఈ కుట్రలకు అందరూ బలైపోతారు.

(సంకలన కర్త : ధర్మేంద్ర గుప్తా)

→ స్యను తగ్గిస్తుంది. దీన్ని క్రమం తప్పకుండా సేవించడం వల్ల వడదెబ్బ నుండి రక్షణ కలుగుతుంది.

# దేశవ్యాప్తంగా విజయవంతంగా ముగిసిన విద్యార్థి శిబిరాల దృశ్యాలు

RNI NO. GUJTEL/2005/15870
RNP. NO. GAMC 1504/2021-23
(Issued by SSPOs Ahd, valid upto 31-12-2023)




Posting at Dehradun G.P.O. between 11th to 17th of every month.
Date of Publication: 1st June 2022




## ఋషి ప్రసాద్ సభ్యత్వాన్ని చేసి వారికి ఈ జ్ఞానామృతాన్ని చేర్చే సంకల్పాన్ని తీసుకుంటున్న పుణ్యాత్ములు




## చల్లని శర్బత్ మరియు మజ్జిగ వితరణతో పాటుగా 'హరి ఓం' అని పలికిస్తూ అందిందారు లోపలబయట చల్లదనాన్ని




స్థలాభావం కారణంగా అన్ని ఫోటోలను ఇవ్వలేకపోతున్నాం. ఇతర అనేక ఫోటోల కొరకు www.ashram.org/sewa వెబ్‌సైట్ చూడండి

**Owner:** Sant Shri Asharamji Ashram **Publisher:** Dharmesh Jagram Singh Chauhan **Printer:** Raghavendra Subhashchandra Gada **Place of Publication:** Sant Shri Asharamji Ashram, Motera, Sant Shri Asharamji Bapu Ashram Marg, Sabarmati, Ahmedabad- 380005 (Gujarat). **Printed At:** Hari Om Manufacturers, Kunja Matralon, Paonta Sahib, Sirmour (H.P.) - 173025. **Editor:** Shrinivas R. Kulkarni